PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 20, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, బుధవారం - 11 - మార్చి - 2026 , వెల రూ.5/-

## ఇరాన్‌తో యుద్ధంలో మేమే గెలుస్తున్నాం..
# డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన



'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో 51 ఇరాన్ నౌకలను ధ్వంసం చేశామని వెల్లడి

ఇరాన్ క్షిపణి సామర్థ్యం 10 శాతానికి పడిపోయిందన్న ట్రంప్

2లో

## చరిత్ర సృష్టించిన టీమిండియాకు బీసీసీఐ అభినందనలు

వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియా



ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో ఘనవిజయం

టైటిల్ నిలబెట్టుకున్న తొలి జట్టుగా, స్వదేశంలో గెలిచిన తొలి దేశంగా రికార్డ్

2లో

## నేపాల్ ఎన్నికల్లో ఆర్ఎస్పీ ప్రభంజనం...
## పాత పార్టీలను తుడిచిపెట్టిన బాలెన్ షా పార్టీ

నేపాల్ ఎన్నికల్లో యువ పార్టీ ఆర్ఎస్పీ ప్రభంజనం



మూడింట రెండొంతుల మెజారిటీ దిశగా ఆ పార్టీ పయనం

మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ సహా అనేకమంది హేమాహేమీల ఓటమి

2లో



### 135 ప్రాంతాల్లో 600 ఛార్జింగ్ యూనిట్లు

- పీఎం ఈ-డ్రైవ్ తొలిదశలో ఏర్పాటు
- ఏప్రిల్‌లో టెండర్లు పిలిచేందుకు నెడ్‌క్యాప్ సిద్ధం
- విద్యుత్ వాహనాల వినియోగం భారీగా పెరుగుతుందని ప్రభుత్వ అంచనా

2లో

# పాపాలు చేశారు... ప్రాణాలు తీశారు

## రెవెన్యూ వ్యవస్థను గాడిన పెట్టేందుకు 20 నెలలు పట్టింది

### భగీరథ స్ఫూర్తితో సీమలో ప్రతి ఎకరాకు నీరు



అమరావతి: 'గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. మూడు పార్టీలు కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేశాం. రాష్ట్రానికి పూర్వవైభవాన్ని తీసుకొస్తామన్న మా మాటను నమ్మి అధికారం ఇచ్చారు. నంద్యాల జిల్లాలో పార్లమెంట్ సహా 8మందిని గెలిపించారు. సీమలో 7 సీట్లు తప్ప అన్నింటా కూటమి అభ్యర్థులను గెలిపించారు. ప్రజాహితం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోంది'అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.'గత ప్రభుత్వంలో అన్నీ కుంభకోణాలు, వివాదాలే. 30 వేల మంది కల్తీ మద్యం తాగి ప్రభుత్వంలో చనిపోయారు. ఎక్సైజ్ శాఖలో నెలకు రూ.100 కోట్లు అవినీతి చేశారు. పేదల ఆరోగ్యానికంటే వారికి డబ్బులే ముఖ్యం. ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారు. తిరుమల లడ్డూలో వాడే నెయ్యిని కూడా కల్తీ చేశారు. తిరుమల లడ్డూ కల్తీ, మద్యం అవినీతి, భూ దోపిడీ వంటి వాటిని ప్రక్షాళన చేస్తున్నాం... వాటిపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లడ్డూ విషయంలో సీబీఐ ఇచ్చిన రిపోర్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మిగతా.. 2లో

# అవి ప్రభుత్వ హత్యలే: షర్మిల

### రాజమండ్రి కల్తీ పాల ఘటనలో 11 మంది మృతి



- ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని షర్మిల తీవ్ర ఆరోపణ
- 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండానే వ్యాపారం జరిగిందని విమర్శ
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- బాధితులను పరామర్శించని జగన్‌పై కూడా విమర్శలు మిగతా.. 2లో

## జమిలి ఎన్నికల వల్ల రాష్ట్ర ఎన్నికల
# ప్రాధాన్యత తగ్గుతుంది

: ఎంకె స్టాలిన్



కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి అధికారాలన్నీ వెళతాయన్న స్టాలిన్

అసలు సమస్య కంటే దారుణమైన పరిణామాలకు దారితీస్తుందని ఆందోళన

జమిలి ఎన్నికలతో జాతీయస్థాయి పార్టీలకే ప్రయోజనమని ఆందోళన

తమిళనాడు : వన్ నేషన్ వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికలు) వల్ల రాష్ట్ర ఎన్నికల ప్రాధాన్యత తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి అధికారాలన్నీ వెళతాయని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మండిపడ్డారు. జమిలి ఎన్నికల విధానంపై ఆయన స్పందిస్తూ, ఈ విధానం దేశానికి ఒక పరిష్కారం చూపిస్తుందేమో కానీ, మిగతా.. 2లో

## తెలుగు వర్సిటీల మధ్య వివాదం..
## ఏపీ వీసీకి తెలంగాణ లీగల్ నోటీసులు

ఏపీ తెలుగు వర్సిటీకి తెలంగాణ వర్సిటీ లీగల్ నోటీసు

సంగీత, నృత్య కళాశాలల పరీక్షల నోటిఫికేషన్‌పై అభ్యంతరం

విభజన పూర్తవనందున కాలేజీలు తమ పరిధిలోనే ఉన్నాయని తెలంగాణ వాదన

ప్రభుత్వం తరఫున సమాధానమిస్తామన్న ఏపీ వర్సిటీ వీసీ

ఇటీవలే తెలంగాణ వర్సిటీ పేరును 'సురవరం ప్రతాపరెడ్డి'గా మార్చిన వైనం




అమరావతి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య మరో వివాదం తెరపైకి వచ్చింది. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం గడిచినా ఆస్తుల పంపకాలు ఇంకా పూర్తికాని నేపథ్యంలో రెండు రాష్ట్రాల తెలుగు విశ్వవిద్యాలయాల మధ్య న్యాయపోరాటం మొదలైంది. ఏపీలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి మిగతా.. 2లో

## ఉద్యోగం వచ్చింది కదా అని సమాజంతో
# పనిలేదన్న భావన రావొద్దు....

### బాధ్యత మరింతగా పెరిగిందని గుర్తించాలి: పోలీసులతో సీఎం రేవంత్ రెడ్డి



'పోలీస్ శాఖ మానవీయ దృక్పథం కలిగి ఉండాలి. కింది స్థాయి సిబ్బందికి ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చినప్పుడే మంచి ఫలితాలు, గుర్తింపు వస్తుంది'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.'2002 సంవత్సరంలో పోలీస్ రిట్రీట్ కార్యక్రమం తర్వాత ఇప్పుడు మళ్లీ రిట్రీట్ జరుపుకుంటున్నాం. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, నేరాలు, నేరాల స్వరూపం చర్చించుకుని అవగాహన కల్పించినప్పుడు తెలంగాణ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడుతుంది'అని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

హైదరాబాద్: భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఎదుర్కొనడానికి పోలీసు శాఖ సర్వసన్నద్ధం కావలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాబోయే 25 సంవత్సరాలకు అవసరమైన కార్యాచరణపై చర్చించి ప్రణాళికలు రూపొందించుకోవాలని మిగతా.. 2లో

## కొత్త బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించాలి



- సంక్షేమ పథకాలకు రూ.లక్ష కోట్లకు పైనే..!
- వ్యవసాయ, విద్యుత్ రాయితీలకు రూ.45 వేల కోట్లు
- మూసీ పునరుజ్జీవం, గ్యారంటీ హామీలకు మరిన్ని..
- 20న శాసనసభలో భట్టి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో సమావేశాలు

2లో



# బాధితులకు న్యాయం చేయాలి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అరెస్ట్...హైదరాబాద్‌కు తరలింపు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్ట్ చేశారు.వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఖమ్మంలో కవిత నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు.విశారదన్ మహారాజ్, కవితలు అంబేద్కర్ భవన్‌లో నిరవధిక నిరాహార దీక్షకు దిగారు. అయితే మంగళవారం తెల్లవారు జామున ఇద్దరినీ ఖమ్మం పోలీసులు అరెస్ట్ చేశారు.


2లో

## అందుకే ఢిల్లీ కాలుష్యాన్ని, బెంగళూరు ట్రాఫిక్
# సమస్యను ఎదుర్కొంటున్నాయి

### పాలకులకు దూరదృష్టి లేకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తున్నాయన్న సీఎం

కొత్త సవాళ్లు ఎదుర్కోవాలంటే పోలీసు అధికారులు అప్ గ్రేడ్ కావాలన్న ముఖ్యమంత్రి

సమస్యను బాగా అర్థం చేసుకుంటే సగం పరిష్కారం లభించినట్లే అన్న సీఎం



హైదరాబాద్: దేశ రాజధాని ఢిల్లీ అత్యంత తీవ్రమైన కాలుష్యాన్ని ఎదుర్కొంటోందని, బెంగళూరును ట్రాఫిక్ సమస్య వేధిస్తోందని, ముంబై, చెన్నై నగరాలు వరద సమస్యలను చూస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు దూరదృష్టి లేకపోవడం వల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని అన్నారు. పోలీసు అధికారుల రిట్రీట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారానే పోలీసు శాఖకు గౌరవం పెరుగుతుందని అన్నారు. కొత్త కొత్త మార్గాల్లో నేరాలు జరుగుతున్నాయని, ఇవి పోలీసులకు సవాళ్లుగా మారుతున్నాయని అన్నారు. భౌతికంగా కనిపించని నేరాలను కనిపెట్టడం సవాళ్లతో కూడుకున్నదని అన్నారు. కొత్త సవాళ్లు ఎదుర్కోవాలంటే పోలీసు అధికారులు అప్ గ్రేడ్ కావాలని అన్నారు. సమస్యను బాగా అర్థం చేసుకుంటే సగం పరిష్కారం లభించినట్లేనని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు బాగుండాలని అన్నారు. శాంతిభద్రతలు బాగున్న రాష్ట్రాలకే పెట్టుబడులు బాగా వస్తున్నాయని అన్నారు. దేశ జనాభాలో తెలంగాణ వాటా 2.5 శాతం కాగా, జీడీపీలో మాత్రం 5 శాతం అందిస్తోందని అన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి చేరాలనేది తమ ఆశయమని అన్నారు.

## నేడు ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతుల ధర్నా

ఏలూరు, నేటి శుభోదయ. ::: కోకో గింజలకు ప్రైస్ పాలసీ, ప్రైస్ ఫార్ములా, ప్రైస్ నిర్ణయం కోసం ఈనెల 11న ఉదయం 10 గంటలకు ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతుల ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు బొల్లు రామకృష్ణ, కె.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు జిల్లాతో పాటు కోకో సాగు చేస్తున్న తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి,కోనసీమ కాకినాడ, అనకాపల్లి విజయనగరం,శ్రీకాకుళం, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నుండి కోకో రైతులు ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా వారు కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఇచ్చిన హామీ మేరకు ఆయిల్ పామ్ గెలలు మాదిరిగా కోకో గింజలు ధర కోసం ఫార్ములా ప్రకటించి ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ధర తగ్గిందని అందుకు ధర తగ్గించామని కంపెనీలు వాదన చేస్తున్నాయని, గత సంవత్సరం ఇదే సీజన్లో కిలో కోకో గింజలకు రూ.900 ధర ఉన్నప్పుడు రైతులకు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. కంపెనీలు ఇష్టారాజ్యంగా ధర నిర్ణయించడం వలన కోకో రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలు రైతులకు దక్కాలంటే ప్రైస్ పాలసీ అవసరం ఉందన్నారు. అందుకోసం జరుగుతున్న ఈ ధర్నాలో కోకో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తరతరాలుగా సాగు చేస్తున్నా దక్కని హక్కులు

### - పట్టాల కోసం గండి కొత్తగూడెం గిరిజనుల గళం



కూనవరం :- మార్చ్ 10: (నేటి శుభోదయం):తమ తాతల నాటి నుండి చెమటోడ్చి సాగు చేస్తున్న భూములపై తమకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని గండి కొత్తగూడెం గిరిజన రైతులు గళమెత్తారు. మంగళవారం నాడు సుమారు 30 మంది గిరిజన రైతులు ఏకమై స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, తమ గోడును వెళ్లబోసుకున్నారు.?వినతిపత్రం అందజేత తమ సాగు భూములను తక్షణమే సర్వే చేయించి, పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జల్లి సత్యనారాయణకు రైతులు వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఆయనకు విన్నవించి, తమ సమస్య తీవ్రతను వివరించారు. దశాబ్దాల నిరీక్షణ ?ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. "మా పూర్వీకుల కాలం నుండి ఈ భూములే మాకు జీవనాధారం. అడవిని నరికి, సాగుకు యోగ్యంగా మార్చుకుని దశాబ్దాలుగా పంటలు పండిస్తున్నాం. కానీ, నేటికీ ప్రభుత్వం నుండి మాకు ఎలాంటి పట్టాలు అందలేదు. పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందక, రుణాలు పుట్టక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం" అని వారు వాపోయారు. గండి కొత్తగూడెం పరిధిలో గిరిజనులు సాగు చేస్తున్న భూమిని రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేయాలి. సర్వే అనంతరం అర్హులైన ప్రతి రైతుకూ సాగుదారు పట్టా మంజూరు చేయాలి. భూమి రికార్డుల్లో సాగుదారుల పేర్లను నమోదు చేసి, భవిష్యత్తులో బదలాయింపులు లేదా ఇతర ఇబ్బందులు లేకుండా చూడాలి. మద్దతుగా నిలిచిన నాయకులు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగమణి గిరిజనులకు అండగా నిలిచారు. అలాగే సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, తెల్లం తమ్మయ్య మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లో భూమి హక్కుల చట్టం సక్రమంగా అమలు కావాలని, అధికారుల జాప్యం వల్ల గిరిజనులు అన్యాయానికి గురవుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు దాసు, వీరయ్య, పొద్దయ్య, ముత్తయ్య, వినోద్, కన్నయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు...

## ఝాన్సీలక్ష్మి భాయ్ ఏకపాత్రాభినయం అద్భుతం

### అభినంధించిన ఉద్యోగులు

### కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ ఉద్యోగుల

### మహిళా సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి




విజయవాడ, మార్చి 10 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) అభినయం, ఆహార్యం, రౌద్రసౌర్యం, పొదునైన పదాలు కలబోసిన వీరనారి ఝాన్సీలక్ష్మి భాయ్ ఏకపాత్రాభినంతో ప్రజలను ఉర్రూతలూగించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల సంఘ అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి అభినందనీయురాలు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలల్లో భాగంగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ఉద్యోగులు పలు ప్రదర్శనల్లో పాల్గొన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ




మహిళా ఉద్యోగుల సంఘ అధ్యక్షురాలు లీలావతి తానే స్వయంగా మాటలు రాసుకుని ప్రాక్టీసు చేయకుండా తోటి ఉద్యోగినులతో పాటు వేదికను పంచుకున్నారు. నాలుగు నిముషాలపాటు ఏకదాటిగా డైలాగులను చెప్పడంతో కళాక్షేత్రం చప్పట్లతో మారు మోగింది. ఆవేశపూరితంగా జాలువారిన ప్రతి ఒక్క డైలాగు, హావభావాలు చూపరులను నిచ్చేస్టులను చేసింది. ఎన్నో ఏళ్ళ అనుభవం ఉన్న స్టేజి నటిరాలుగా చేయడం పలువురిని ఆశ్చర్య పరిచింది. ఆరోగ్యం సహకరించకపోయినా తాను సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని సహా ఉద్యోగులతో పాటే చేయాలనే పట్టుదల, కాంక్షతో చేయడం ఆఖరి మజిలీ సన్నివేశంలో తుటా తగిలి కింద పడిపోయే సన్నివేశంలో ఆమెకు ఆరోగ్యం సహకరించక పోవడంతో కొద్దిగా ముందుకు వంగి ముగింపు పలకడంతో తాను అనుకున్నది అనుకున్నదాని కంటే బాగా చేసానని లీలావతి కోవడంతో ఒక్కసారిగా ఉద్యోగులు అందరి చప్పట్లతో మారుమరోగింది. సంఘ అధ్యక్షుడు కె. ఆర్. సూర్యనారాయణ, సంఘ నాయకులు, సభ్యులు, ఉద్యోగులు లీలావతిని అభినందించారు.


## రాజధాని రైతులకు పాదపూజలు, సన్మానాలు

### అమరావతి అంబాసిడర్ అంబుల వైష్ణవి తండ్రి డాక్టర్ అంబుల మనోజ్





విజయవాడ, మార్చి 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం తమ అమూల్యమైన భూములను త్యాగం చేసిన రాజధాని రైతులను గౌరవిస్తూ పాదపూజలు చేసి సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్య విద్యార్థిని, అమరావతి అంబాసిడర్గా సేవలందిస్తున్న అంబుల వైష్ణవి తండ్రి డాక్టర్ మనోజ్ పాల్గొని రైతులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం వేలాది మంది రైతులు తమ భూములను స్వచ్ఛందంగా ఇచ్చి చరిత్రలో నిలిచిపోయే త్యాగం చేశారని కొనియాడారు. రైతులు చేసిన ఈ త్యాగం అమూల్యమని, అమరావతి నిర్మాణం పూర్తి కావడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. "అమరావతికి జీవం పోద్దాం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ కనీసం రూ.116 చొప్పున సహాయం అందించాలని ఆయన కోరారు. ప్రజల సహకారంతో అమరావతి రాజధాని నిర్మాణం త్వరితగతిన పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజధాని ప్రాంతానికి చెందిన పలువురు రైతులు, స్థానిక ప్రముఖులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# రాష్ట్రంపై వైసీపీ అప్పుల భారం ....

### వైసీపీ చేసిన బకాయిలను కూటమి ప్రభుత్వం 20వేలకోట్లు చెల్లించిందిలి

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ....



నేటి శుభోదయ అమరావతి మార్చి 10: జగన్ పాలలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని 9.74 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రాన్ని జగన్ 30 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లాడని ఆయన విమర్శించారు జగన్ ఆర్థిక విధ్వంసానికి ప్రత్యక్ష రుజువులు కాగ్ నివేదికే అనని ఆయన అన్నారు కాగ్ నివేదికవైసీపీ ప్రభుత్వ ఆర్థిక అనిశ్చితిని వివరించిందని ఆయన తెలిపారు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి, ఇష్టారాజ్యంగా అప్పులు చేసింది చాలక తాను చేసిన అప్పుల బురదను కూటమి ప్రభుత్వంపై వేయాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని ఆయన విమర్శించారు కాగ్ నివేదిక ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం అప్పు రూ.81,071 కోట్లు అని ఈ మొత్తం అప్పు కూటమి ప్రభుత్వమే చేసినట్లు వైసీపీ అవినీతి పత్రిక సాక్షి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు కాగ్ నివేదిక 2024-25 మొత్తం ఆర్థిక సంవత్సరాన్ని కవర్ చేస్తుందని, అందువల్ల అప్పుల సంఖ్య 2024 ఏప్రిల్, మే నెలలో తీసుకున్న అప్పులు కూడా ఉంటాయని ఆయన తెలిపారు . ఏప్రిల్ మే నెలలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోనే ఉందని 2024 జూన్ నెలలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆయన తెలిపారు.

### కొత్త ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు తీసుకున్న అప్పులు ....

2024-25 ఆర్థిక సంవత్సరపు మొదటి రెండు నెలల్లో, గత ప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు నుండి భారీ రుణాలు తీసుకుందని ఆయన విమర్శించారు సిఏజి నివేదికలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి పేర్కొన్న మొత్తం అప్పు రూ.81,071 కోట్లు. ఏప్రిల్, మే నెలలో జగన్ ప్రభుత్వం రూ.27,205 కోట్లు అప్పు తెచ్చిందని. 2024 జూన్ నెల నుండి 2025 మార్చి నెలల మధ్య కూటమి ప్రభుత్వం చేసిన అప్పు రూ.53,866 కోట్లు మాత్రమేనని. వైసీపీ ప్రభుత్వం 2 నెలల్లో సుమారు 33.5% అప్పు చేసిందని. మిగతా 66.5% అప్పును 10 నెలల వ్యవధిలో కూటమి ప్రభుత్వం చేసిందని ఆయన తెలిపారు 2024 ఏప్రిల్ నెలలో ఆర్బిఐ నుండి వైసీపీ ప్రభుత్వం తీసుకున్న రుణం రూ.11,497 కోట్లు కాగా 2024 మే నెలలో ఆర్బిఐ నుండి వైసీపీ ప్రభుత్వం తీసుకున్న రుణం రూ.15,708 కోట్లు కాగా. వైసీపీ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పు (ఏప్రిల్ మే 2024) రూ.27,205 కోట్లు అని ఆయన విమర్శించారు

### వైసీపీ నుండి వార సత్వంగా వచ్చిన అప్పుల భారం ...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు వారసత్వంగా అప్పులు కూడా వచ్చాయని. దీని వలన ప్రభుత్వంపై అప్పుల భారం పడిందని ఆయన విమర్శించారు జగన్ రెడ్డి చేసిన రూ 9.74 లక్షల కోట్లు అప్పులు. బకాయిలకే కూటమి ప్రభుత్వం ఏటా రూ 71.81 కోట్లు చెల్లింపులు చేసిందని ఆయన తెలిపారు గత ప్రభుత్వం రూ 1. 35 లక్షల కోట్లు బకాయిలు పెట్టిందని ఇందులో కాంట్రాక్టర్లకు వెండర్లకు. ఉద్యోగులకు. సేవా ప్రదాతలకు. ఇతర భాగస్వాములకు ఇవ్వాల్సిన అనేక పేమెంట్లు ఉన్నాయని ఆయన తెలిపారు కూటమి ప్రభుత్వం ఈ బకాయిల్లో 20 వేల కోట్లు చెల్లించిందని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం 2024 జులై నుండి 2025 మార్చి వరకు 9 నెలల్లో రూ 16.141 కోట్లను మూలధన వ్యయం పై ఖర్చు చేసిందని. మొదటి మూడు నెలల్లో అంటే ఏప్రిల్. మే. జూన్ నెలల్లో వైసీపీ ప్రభుత్వం వాస్తవంగా ఏ చెల్లింపులు చేయలేదని ఆయన తెలిపారు 2025 -26 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ 40.636 కోట్ల మూలధన వ్యయ లక్ష్యాన్ని నిర్దేశించిందని ఆయన తెలిపారు

### ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ....


రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచి. పెండింగ్ లో ఉన్న అప్పులను చెల్లించడం పై దృష్టి పెట్టిందని ఆయన తెలిపారు. మొదటి ఏడాదిలోనే గత ప్రభుత్వం బకాయిల్లో రూ 20వేల కోట్లను చెల్లించిందని ఆయన తెలిపారు దీని ద్వారా నిలిచిపోయిన ఆర్థిక కార్యకలాపాలను కాంట్రాక్టర్లకు సరఫరా దారులకు ఉద్యోగుల మధ్య విశ్వాసం పునరుద్ధరించబడిందని ఆయన తెలిపారు రాష్ట్రానికి వీలైనన్ని ఎక్కువ పెట్టుబడులు తీసుకురావాలని. ఎగుమతులు పెరగాలని ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కూడా కుదుటపడేందుకేనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులపై ఆధారపడే పరిస్థితి తీసుకురాగా, నేడు రాష్ట్రం అప్పులపై కాకుండా అభివృద్ధి, ఆదాయంపై ఆధారపడే స్థితికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొస్తున్నారని పాతర్ల రమేష్ కొనియాడారు

## సాహితీ వేత్త నూతలపాటి మృతికి సాహితీ మిత్రుల సంతాపం



గుడివాడ, మార్చి 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) సాహిత్య రంగానికి చాలకాలం పాటు చిరునామాగా, పెద్ద దిక్కుగా వెలిగిన ప్రముఖ సాహితీవేత్త, తెలుగు అకాడమి పూర్వ సభ్యులు నూతలపాటి రాఘవరావు మృతికి గుడివాడ పట్టణ సాహితీ మిత్రులు సంస్థ నిర్వాహకులు వసుధ బసవేశ్వర రావు సంతాపం ప్రకటించారు. గుడివాడ లోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల లో సుధీర్ఘ కాలం అధ్యాపకులుగా శాఖాధిపతిగా బాధ్యతలు నిర్వహిస్తూ "ఎన్ ఆర్ ఆర్ మాస్టారు" గా పేరు పొందా రన్నారు. ఎందరో అధ్యాపకులు, విద్యార్థుల హృదయాలలో నేటికీ చిరస్తాయిగా ఉండిపోయారన్నారు. విద్యా భాషా సాహిత్య, బోధనా రంగాలలో విశిష్ట సేవలందించారని కొనియాడారు. ప్రముఖ హేతువాది త్రిపురనేని రామస్వామి సిద్ధాంతాలను ఆశయాలను విశ్వసించి, జీవితాంతం వాటిని ఆచరించి చూపారన్నారు.గుడివాడ పట్టణం లో సాహిత్య వేదికలు ఎన్నున్నా అన్నిటా పాల్గొని సాహిత్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసి పెద్దదిక్కులా, ప్రాచీన ఆధునిక సాహిత్యాలను ప్రోత్సహిస్తూ ఉండేవారన్నారు. అందరివాడుగా,అజాత శత్రువుగా మెలిగేవారని వసుధ పేర్కొంటూ శతధిక వర్ష వసంతాలను చవి చూసిన రాఘవ రావు సంపూర్ణ జీవితం ధన్యమని వారి మృతి తెలుగు భాషా సాహిత్య,విద్యా బోధనా రంగాలకు తీరని లోటని సంతాపాన్ని,,వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.

## గోకవరంలో ఘనంగా రాజా పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం




గోకవరం-నేటిసుబోదయ: .మండల కేంద్రమైన గోకవరంలో శ్రీరాజ పబ్లిక్ స్కూల్ 46వ వార్షికోత్సవం కార్యక్రమం రాజ పబ్లిక్ స్కూల్ చైర్మన్ పి. సూర్య ప్రకాష్ రావు, రమా నాగలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ మహిళ కళాశాల నూతన భవనాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వార్షికోత్సవంలో భాగంగా చిన్నారులుచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులుప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మండల హెడ్ క్వార్టర్ లో సుమారు 40ఏళ్ల పైగా ఈ రాజ పబ్లిక్ స్కూల్ కొనసాగుతుందని,ఈ స్కూల్ ద్వారా చిన్నారులు బంగారు బాట వేసే విధంగా అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చెందుతువస్తుందని తెలిపారు.ఈ నాటి పిల్లలే రేపటి పౌరులు అని పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు. అలాగే మహిళా జూనియర్ కళాశాలకు నూతన భవనానికి త్వరలోనే అనుమతులు తీసుకురావడం జరుగుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్కూల్ సిబ్బంది, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## గుడివాడ ఎన్జీవోహంలో ఏపీ ఎన్జీవో వ్యవస్థాపకుడు కామ్రేడ్ శ్రీరాములు 105వ జయంతి

### కామ్రేడ్ శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎన్జీవో నాయకులు



గుడివాడ, మార్చి 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ ఎన్జీవోస్ భవన ప్రాంగణంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కామ్రేడ్ అమనగంటి శ్రీరాములు 105వ జయంతి కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ శ్రీరాములు చిత్రపటానికి ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కెపి రావు, జి.రాజేంద్రప్రసాద్ తదితర నాయకులు పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం ఎన్జీవో అధ్యక్షుడు కేపీ రావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో అసోసియేషన్ ఆవిర్భావంలో స్వర్గీయ శ్రీరాములు కీలకమైన పాత్ర పోషించారన్నారు. జాతీయస్థాయిలో రాష్ట్ర ఉద్యోగుల సంఘాన్ని ఏర్పాటు చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఉద్యోగుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారంపై రాజీలేని పోరాటాలు చేసిన శ్రీరాములు ప్రభుత్వాల ఆగ్రహానికి గురై సస్పెండ్ అయ్యారని కె.పి రావు తెలిపారు. కేంద్రంతో సమానంగా రాష్ట్ర ఉద్యోగులకు డిఏ సాధనలో, ప్రధానమంత్రి స్థాయి వరకు వెళ్లి శ్రీరాములు చేసిన కృషి చిరస్మరణ నియమన్నారు. శ్రీరాములు లాంటి పోరాట యోధుల స్ఫూర్తితో ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తామని ఎన్జీవో నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్జీవో నాయకులు ప్రసాద్ రావు, కోటేశ్వరరావు, రమేష్, మహేష్, సుబ్బారావు, శ్రీనివాస్, ఉమెన్ వింగ్ చైర్మన్ వాణి, మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో సావిత్రి బాయ్ పూలే 129 వర్ధంతి వేడుకలు



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండల బహుజన ఐక్య వేదిక సెక్రటరీ కొడా రాజకుమార్ అధ్యక్షతన ఈరోజు విస్సన్నపేటలోని పూలే దంపతుల విగ్రహాల వద్ద బహుజన ఐక్య వేదిక సభ్యులు సావిత్రి బాయ్ పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నేడు సావిత్రి బాయి పూలె వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలికి ఘన నివాళి అర్పిస్తూ సమాజంలో అణగారిన వర్గాలకు చదువు ఎంతో అవసరం అని ముఖ్యంగా స్త్రీలకి చదువు అవసరం అని గుర్తించి ఎన్నో బాధలు ఎన్నో అవమానాలు ఓర్చుకొని పూలె దంపతులు బడుగు బలహీన వర్గాల విద్యాకోసం చేసిన కృషి మనిషి మనుగడ ఉన్నంతకాలం ఆ మహనీయులకు ఋణపడి ఉంటారనే విషయం మరువకూడదనీ సావిత్రి బాయి పూలె చదువు చెప్పేందుకు నడిచి వెళ్తున్న సమయంలో వీధులలో ఆమె పై పేడ నీళ్లు కొట్టి అవమానించిన చెప్పులు ఆమె పై విసిరినా తమ సంకల్పం కోసం ఎక్కడ వెనుకడుగు వెయ్యకుండా అనేక రకాలుగా వేధింపులు భరించి తాము నమ్మిన సిద్ధాంతం కోసం భవిష్యత్తు తరాలకు బంగారు బాట వేసిన ఆదర్శ దంపతులుగా మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ముఖ్యంగా ఈ భారతదేశ చరిత్రలో సుస్థిరంగా నిలిచిపోయారని వారి కోసం ఎన్ని జన్మలెత్తినా ఋణం తీర్చుకోలేమని అందుకే వారిని ఈ విధంగా అయినా గుర్తుచేసుకొని పూలే దంపతుల జయంతులను వర్ధంతులను చేస్తూ వారి ఇరువురికి ఘన నివాళి అర్పిచటం బహుజన ఐక్య వేదిక సభ్యులమయిన మేము మా కర్తవయ్యంగా భావిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో బహుజన ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి శ్రీ కొండా రాజకుమార్ మండల ఎంపీపీ గద్దల మల్లయ్య,గౌర్రె లాజరస్,పల్లెపం లక్ష్మయ్య,డాక్టర్ విజయ్,పిల్లి రాజేష్,నల్లంటి సూరిరాజు,ధనరాజు,బివెంకటస్వామి,లకుం పవన్,ముంగా జయరాజు,మేడాకమలాకర్,తిరుపతిరావు,అడిమల్లిమల్లయ్యస్వామి,ఏసురత్నం,కోపల్లి జయకర్,చిరంజీవి, జ్ఞానరత్నం, విస్సంపల్లినాగరాజు, జే టి రాజేంద్రప్రసాద్, ఎలిశల నాగేశ్వరావు,పులపాక బాబు,తిరుమలశ్రీనివాసరావు,రాము,గుడివర్తి బాలస్వామి,వసంతరావు,రమణ, చాట్ల వెంకటేశ్వరరావు,ఎస్ఎఫ్ఐ నుండి శ్రీను,రాము,రంజిత్ మొదలగువారు పాల్గొన్నారు.



## గుమ్ములూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

### పాఠశాల మహిళా ఉపాధ్యాయినిలకు ఘన సత్కారం.



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం స్థానిక గుమ్మలూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మహిళా ప్రధానోపాధ్యాయురాలు గంగాభవానిని, మహిళా ఉపాధ్యాయులు కవిత ప్రియదర్శిని, లక్ష్మీ ప్రసన్న, లింగేశ్వరి, కృష్ణకుమారి, కుమారి, త్రీ లక్ష్మి, సుమతి మరియు లక్ష్మీకాంతం లను సాలువలతో సత్కరించి, పూలమాలలు వేసి మెమొంటోలను బహుకరించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గంగాభవాని మాట్లాడుతూ.... మహిళలు దేశం గర్వపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ రామకృష్ణ, మధు, చిన్నారావు, నాగేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్, జాకోబ్ రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో ఇఫ్తార్ విందు....



**బాపట్ల నేటి శుభోదయ మార్చ్ 10 : మంగళవారం సాయంత్రం రంజాన్ మాసంలో ఉపవాసం పాటిస్తున్న ముస్లిం సోదరుల కొరకు బాపట్ల పట్టణంలోని వేగేశన ఫౌండేషన్ కార్యాలయం వద్ద ముస్లిం సోదరలకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన బాపట్ల నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ.....**

## బాపట్లలో మన వార్డు మన ఎమ్మెల్యే నిర్వహించిన

### - ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 10: బాపట్ల పట్టణ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించే లక్ష్యంతో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన వార్డు - మన ఎమ్మెల్యే' కార్యక్రమం మంగళవారం పునఃప్రారంభమైంది. తమ వార్డుకు స్వయంగా విచ్చేసిన ఎమ్మెల్యే గారికి ప్రజలు హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమలో భాగంగా 5వ రోజు బాపట్ల పట్టణంలోని రైలుపేట 4వ వార్డులో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజలతో మమేకమైన వారి రోజువారీ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు మరియు సిమెంట్ రోడ్ల మరమ్మతులపై ప్రజలు ఎమ్మెల్యే గారికి విన్నవించారు. ప్రజల విన్నపాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, పర్యటనలో ఉన్న మున్సిపల్ అధికారులను పిలిచి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, ప్రాధాన్యత క్రమంలో తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి ఆశయాల మేరకు, ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకే చేర్చడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. వారంలో ప్రతి మంగళవారం ఒక వార్డు చొప్పున పర్యటించి, పట్టణంలోని ప్రతి సమస్యను పరిష్కరించే వరకు విశ్రమించబోమని స్పష్టం చేశారు. కేవలం హామీలకే పరిమితం కాకుండా, చేతల్లో అభివృద్ధిని చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి,పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, యూనిట్ ఇన్ ఛార్జ్ పరిశా రమేష్ గౌడ్, వార్డ్ ప్రెసిడెంట్ అద్దంకి సోమ శేఖర్, సీనియర్ నాయకులు కుర్ర ధనేంద్ర, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్యాస్ సరఫరాపై మంత్రి టెలీకాన్ఫరెన్స్

### ప్రత్యేక నిఘా బృందాల ఏర్పాటు-మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ, మార్చి 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్యాస్ సరఫరా పరిస్థితిపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాపై ప్రజలు అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గృహ అవసరాలు, వాణిజ్య అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్రానికి గ్యాస్ సరఫరా ప్రధానంగా హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రిఫైనరీ విశాఖపట్నం నుంచి జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా మంగళూరు నుంచి వచ్చే హస్సన్-చర్లపల్లి పైపులైన్ ద్వారా కూడా సరఫరా కొనసాగుతుందని తెలిపారు. అలాగే భారత్ పెట్రోలియం , ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ద్వారా రాష్ట్రానికి గ్యాస్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని చెప్పారు.

#### బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు చర్యలు

గ్యాస్ బ్లాక్ మార్కెట్‌కు వెళ్లకుండా ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లాల జాయింట్ కలెక్టర్లు గ్యాస్ సరఫరాపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే గ్యాస్ సరఫరాలో ఎక్కడైనా లోపాలు తలెత్తితే వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మరోవైపు గ్యాస్ కొరతపై పుకార్లు సృష్టించి ధరలు పెంచినా, సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే అపోహలను నమ్మవద్దని సూచించారు. అంతర్జాతీయ యుద్ధ వాతావరణం ఉన్నప్పటికీ రాష్ట్రంలో గ్యాస్ సరఫరాపై ఎలాంటి ప్రభావం లేదని మంత్రి స్పష్టం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా గ్యాస్ సరఫరా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## చందోలు ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్

## వాహన తనిఖీ నిర్వహించారు



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) మార్చ్10 : బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వరరావు ఆదేశాలమేరకు చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ ఎన్ హెచ్ 216వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా, వాహనదారుల లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు అవగాహన కల్పించడంతోపాటు, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మర్రి వెంకట శివ కుమార్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని ఆయన కోరారు. ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్, సీటు బెల్ట్ ప్రాణాలకు రక్షణ కల్పిస్తాయని గుర్తుచేశారు. ప్రతి వాహనంలో ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పనిసరిగా ఉండాలి. ముఖ్యంగా, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజూ నిర్వహించే ఈ తనిఖీలు వాహనదారులను ఇబ్బంది పెట్టడం కోసం కాదని, ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించి ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ లక్ష్యమ ని చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ స్పష్టం చేశారు.

## నాయకుడా.. మజాకా..

### శనక్కాయలు తీసుకున్నాడు
### దుడ్లు కథ మర్చిపోయాడు
### అడిగితే దబాయింపు
### రబాయింపు
### పాపం సచివాలయ సిబ్బంది




పులిచెర్ల, మార్చి 10,(నేటి శుభోదయ) :నాయకుడంటే నలుగురికి ఆదర్శంగా ఉండాలి ముఖ్యంగా మాట..మని దగ్గర మరి రాజకీయ నాయకుడు అంటే ఇంకా జాగ్రత్తగా ఉండాలి ఇది సహజ సూత్రం ఇవన్నీ మాకెందుకు మా ఇష్టం మా రాజ్యం అంటూ ప్రవర్తించడం కొందరికి అలవాటైపోయింది. ఇలాంటి సంఘటన. పులిచెర్ల మండలంలో చోటు చేసుకున్నది. మండలంలో గత జూన్ నెల లో రైతులకు వేరుశనగ కాయ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేశారు,పంపిణీ బాధ్యత సచివాలయ సిబ్బందికి అప్పజెప్పారు. దీంతో ఓ నాయకుడు సచివాలయ సిబ్బంది నుంచి 10 మూటలు శనక్కాయలు తీసుకున్నాడు .సాధారణంగా దుడ్లు ఇచ్చి శనిక్కాయలు తీసుకోవాలి అయితే రేపు ఇస్తానంటూ తీసుకోవడం 6 నెలలైనా దుడ్లు ఇవ్వకపోవడంతో సచివాలయ సిబ్బంది అడిగినప్పుడు ప్రతిసారి దబాయించడం చేయడంతో ఏమి చేయలేక ముఖ్య నాయకుడుకు. చెప్పిన.. ఎన్నిసార్లు విన్నవించిన విసుగు తప్ప దుడ్లు రాకపోవడంతో ఏమి చేయలేక సచివాలయ సిబ్బంది తన జీతం నుంచి రూ.18000 నగదు జమ చేయడం జరిగింది. ఇంత జరిగిన న్యాయం చేయవలసిన అధికారులు మౌనం దాల్చడం విశేషం. కోసమెరుపు ఏమిటంటే నాయకుడు మంచి భక్తి భావం కలిగి ఉండటం గోవిందా.. గోవిందా... అంటూ భక్తి గీతాలు ఆలపిస్తుంటారు . ఏమైతేనేమి మరి నాయకుడా.. మజాకా.

## నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఎండీ ప్రభాత్ తివారీతో

## సమావేశమైన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



విజయవాడ, న్యూఢిల్లీ, మార్చి 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఎండీ ప్రభాత్ తివారీతో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) న్యూఢిల్లీలో మంగళవారం సమావేశమయ్యారు. ప్రభాత్ తివారీ ను కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్ హైదరాబాద్‌లో కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డవలప్‌మెంట్ (ఎన్ఐఆర్‌డి) ద్వారా చేపడుతున్న సేవా, మహిళలకు నైపుణ్యాభివృద్ధి , ఆర్థిక చేయూత నిచ్చే శిక్షణా కార్యక్రమాలను వివరించారు. విజయవాడ పార్లమెంటు పరిధిలోని పేద మహిళలకు స్వయం ఉపాధి చూపేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను ఎన్ఐఆర్‌డీ ద్వారా చేపడుతున్నామని తెలిపారు. శిక్షణ పొందుతున్న వారిలో అనేక మంది ఎస్సీ (షెడ్యూల్డ్ క్యాస్ట్స్) మహిళలు ఉన్నారని సీఎండీ తివారీ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్ఐఆర్‌డీ ద్వారా శిక్షణ తీసుకునే పేద ఎస్సీ మహిళలకు చేయూతనిచ్చేలా



నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా మార్కెటింగ్, ఫైనాన్స్ సహకారం కల్పించాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఎస్సీ మహిళలకు స్కిల్ డవలప్‌మెంట్ ప్రోగ్రాముల నిర్వహణ, శిక్షణ తరువాత ఉపాధి నిమిత్తం ఆర్థిక చేయూత ఇచ్చేలా , ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా సహకారం అందించాలని కోరారు. కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఐఆర్ డి ద్వారా శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు సహకారం అందించాలని కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన జాతీయ ఎస్సీ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిఎండి ప్రభాత్ తివారి త్వరలోనే విజయవాడకు ఒక బృందాన్ని పంపించి ఏపీ గ్రామీణ అభివృద్ధి బ్యాంకు, స్త్రీ నిధి సమన్వయంతో పరిశీలన చేయిస్తామని, బృందం నివేదిక అందగానే ఎన్ఐఆర్ డి చేపడుతున్న కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ కు తెలిపారు. ఈ మేరకు త్వరలోనే ఢిల్లీ నుంచి బృందం ను విజయవాడ పంపుతామన్నారు.

## సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం హెక్టారుకు రూ. 31,500 లు

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌తో కేంద్ర వ్యవసాయ మంత్రి

**సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహించేందుకు రెండు ప్రత్యేక పథకాలు అమలు చేస్తోన్న కేంద్రం**

**హెక్టారుకు రూ. 31,500 లు ఆర్థిక సాయం, మార్కెటింగ్, ధరల స్థిరీకరణకు చర్యలు**


**సేంద్రీయ ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం ఏపీ ప్రభుత్వం విధానాలు భేష్**

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నకు కేంద్రం సమాధానం**

న్యూఢిల్లీ, ?ఏలూరు, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్‌తో సహా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో "పరంపరగత్ కృషి వికాస్ యోజన (పికెవివై )" ద్వారా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి తెలిపారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి తీసుకుంటున్న చర్యలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు మంగళవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. పికెవివై పథకం కింద, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి 3 సంవత్సరాలలో హెక్టారుకు రూ. 31,500 సహాయం అందిస్తున్నామన్న కేంద్ర మంత్రి, ఇందులో రైతులకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా వ్యవసాయం, ఆఫ్-ఫామ్ సేంద్రీయ ఇన్‌పుట్‌ల కోసం హెక్టారుకు రూ. 15,000, మార్కెటింగ్ మరియు బ్రాండింగ్ కోసం హెక్టారుకు రూ.4,500, సర్టిఫికేషన్ కోసం హెక్టారుకు రూ.3,000, శిక్షణ, సామర్థ్య నిర్మాణానికి హెక్టారుకు రూ.9,000 సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా పికెవివై పథకంతోపాటు ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేకంగా "మిషన్ ఆర్గానిక్ వాల్యూ చైన్ డెవలప్‌మెంట్ ఫర్ నార్త్ ఈస్టర్న్ రీజియన్ పథకం కింద రైతులకు ఉత్పత్తి నుండి ప్రాసెసింగ్, సర్టిఫికేషన్, మార్కెటింగ్ వరకు ఎండ్-టు-ఎండ్ మద్దతుపై దృష్టి పెడతున్నట్లు చెప్పారు.

#### ఆంధ్రప్రదేశ్ విధానాలపై ప్రశంస

ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. సేంద్రీయ వ్యవసాయం, సేంద్రీయ ఉత్పత్తుల మార్కెటింగ్ విషయాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మేలైన విధానాలను అవలంబిస్తున్నట్లు కేంద్ర మంత్రి భగీరథ్ చౌదరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయబడ్డ 1,089 రైతు బజార్లలో సేంద్రీయ ఉత్పత్తుల అమ్మకాలకు అవకాశం కల్పిస్తున్నారని, ఇవి మధ్యవర్తులను తగ్గించి, రైతులకు ప్రత్యక్ష మార్కెటింగ్ మార్గాలను బలోపేతం చేస్తున్నాయన్నారు. సేంద్రీయ ఉత్పత్తులు నిల్వ చేసే సమయంలో నష్టాలను తగ్గించడానికి రాష్ట్రం ప్రాసెసింగ్, గ్రేడింగ్, ప్యాకేజింగ్ విషయాల్లో రైతులకు సహకారం అందించడంతోపాటు, రైతులు, బల్క్ కొనుగోలుదారులు, రిటైలర్లు, సంస్థాగత వినియోగదారుల మధ్య ప్రత్యక్ష సంబంధాలను సులభతరం చేయడానికి రాష్ట్రం కొనుగోలు దారు-అమ్మకందారుల సమావేశాలను నిర్వహిస్తోన్న విషయాన్ని కేంద్ర మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు.



స్వయం సహాయక బృందాలు (ఎస్ హెచ్ జి ఎస్ ) ద్వారా ఇప్పటికే 59 గ్రామాలలో గృహ అవసరాల కోసం సహజ వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేసే విధంగా ఫుడ్ బాస్కెట్ నమూనాను అమలు చేయటం జరిగిందని, దీనిని మరో 340 గ్రామాలకు విస్తరిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపిందన్నారు. అంతేకాకుండా, రైతు అగ్రిగేటర్లు, సహజ వ్యవసాయం చేసే రైతులతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో సేంద్రీయ మేళాలు, ప్రదర్శనలు, సమావేశాలు నిర్వహిస్తూ ఏపీ ప్రభుత్వం రైతులను ప్రోత్సహించటం అభినందనీయమన్నారు.

## జీరో హ్యూమన్, యానిమల్ లాస్ ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**ఎండ తీవ్రత, వడగాల్పులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ - 2026' ఆవిష్కరణ**

**మధ్యాహ్నం 12-4 గంటల మధ్య జరిగే పనులను రీషెడ్యూల్ చేసుకోవాలి**

**రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత**

విజయవాడ, మార్చి 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ప్రాణ, పశు నష్టం జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. స్థానిక తాడేపల్లి లోని మంగళవారం ఏపిఎస్డీఎంఏ కార్యాలయంలో కలెక్టర్లు, లైన్ డిపార్ట్ మెంట్స్, విపత్తు నిర్వహణ సంస్థ అధికారులతో ఎండ తీవ్రత, వడగాల్పుల సంసిద్ధతపై రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న ఎండ తీవ్రత, వడగాల్పుల దృష్ట్యా ప్రజల ప్రాణ రక్షణే ప్రథమ కర్తవ్యంగా అధికారులు పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ - 2026' ను మంత్రి ఆవిష్కరించారు. హీట్ వేవ్ మరణాలు లేకుండా శాఖల వారీగా యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ఆదేశించారు. విపత్తు నిర్వహణ సంస్థ మరియు ఆర్టీజీఎస్ నుండి అందే వడగాల్పుల హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, వారిని అప్రమత్తం చేయాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. ఒక్క ప్రాణం కూడా వడదెబ్బ వల్ల పోకూడదనే లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు బహిరంగ ప్రదేశాల్లో ఎటువంటి పనులు చేయకుండా పనివేళలను రీ షెడ్యూల్ చేయాలని హోంమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా కార్మికులు, వృద్ధులు, పిల్లల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు




తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ బారిన పడే వారి కోసం ఆసుపత్రులలో ప్రత్యేక బెడ్లు, మందులు మరియు అంబులెన్సులను సిద్ధం చేయాలని వైద్య శాఖను ఆదేశించారు.బస్టాండ్లు, మార్కెట్లు, కూడళ్లు మరియు పర్యాటక ప్రాంతాల్లో తప్పనిసరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్జీవోలు, కమ్యూనిటీ గ్రూపుల ద్వారా మజ్జిగ, మంచి నీరు పంపిణీ చేయాలని సూచించారు. ఎండల వల్ల పశువులకు ముప్పు కలగకుండా గ్రామాల్లోని నీటి తొట్టెలను ట్యాంకర్లతో నిరంతరం నింపాలని, పశు గ్రాసం విషయంలో రైతులకు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. అలాగే ఎండల దృష్ట్యా గృహ అవసరాలకు విద్యుత్ అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్ డబ్ల్యూ ఎస్, గ్రామీణాభివృద్ధి వంటి కీలక శాఖలు మండల, గ్రామ స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. దేవాలయాలు, టూరిస్ట్ స్పాట్ల వద్ద త్రాగు నీటి సదుపాయం, మెడికల్ క్యాంపులు నిరంతరం ఉండాలని జిల్లా కలెక్టర్లను మంత్రి అనిత ఆదేశించారు. వేసవి సెలవుల్లో పిల్లలు చెరువులు, నీటి కుంటలు వద్ద ఆడుకునే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నందున అటువంటి చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఫైర్ డిపార్టుమెంటు తప్పని సరిగా హాస్పిటల్స్, హోటళ్లు, ప్రవేటు బిల్డింగ్స్ లో వైరింగ్, ఇతర ఫైర్ సేఫ్టీ వంటివి తనిఖీ చేయాలన్నారు. కలెక్టర్లు ఎండ తీవ్రత జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని అలాగే ఎండ తీవ్రత సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 నెంబర్లు ప్రచారం చేయాలన్నారు. విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. అందుకు అధికారులు తమ తమ ప్రణాళికలతో గత వేసవి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధంగా ఉండాలని కోరారు. సమీక్ష సమావేశంలో ఎస్డీఆర్ఎఫ్ ఐజిపి రాజకుమారి, ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్, ఫైర్ డిపార్టమెంట్ అడిషనల్ డైరెక్టర్ జ్ఞానసుందర్, జిల్లాల నుంచి కలెక్టర్లు, డిఆర్వోలు వర్చువల్ గా, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలోని కోపేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు



గన్నవరం,మహారాష్ట్ర,మార్చి10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) మహారాష్ట్రలోని చారిత్రాత్మక కోపేశ్వర దేవాలయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు సందర్శించారు. 12వ శతాబ్దపు అద్భుత శిల్పకళా వైభవానికి నిలయమైన ఈ క్షేత్రంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణా నది తీరాన వెలసిన ఈ ప్రాచీన ఆలయ విశిష్టతను, అక్కడి వాస్తు శిల్ప చాతుర్యాన్ని వారు ఈ సందర్భంగా ఆసక్తిగా తిలకించారు. శివుడు కోపంతో ఉన్న సమయంలో ఇక్కడ వెలిశాడని పురాణ గాథలు చెబుతుండటంతో ఈ ఆలయానికి కోపేశ్వర స్వామి ఆలయంగా పేరు వచ్చింది. ఈ దేవాలయంలోని స్వర్గ మండపం, సభామండపం మరియు గర్భాలయంలోని శిల్పకళా నైపుణ్యం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా పైకప్పు లేని స్వర్గ మండపంలోని 48 స్తంభాలపై చెక్కిన సూక్ష్మ శిల్పాలు నాటి కళాకారుల ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తాయి. ఆలయ ప్రాంగణమంతా కలియతిరిగిన వెంకట్రావు దంపతులు, ప్రాచీన సంస్కృతిని ప్రతిబింబించే ఈ కట్టడాల పరిరక్షణ ఆవశ్యకతను తెలుసుకున్నారు.

## విజ్ఞాన వారోత్సవాల్లో అచ్యుతాపురం విద్యార్థుల ప్రతిభ




గోకవరం–నేటిసుబోదయ.: విజ్ఞాన వారోత్సవాలు 2026లో భాగంగా జిల్లా స్థాయిలో రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఉమెన్ ఇన్ సైన్స్ లో జరిగిన క్విజ్ కాంపిటీషన్ నందు అచ్యుతాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపించారు. జిల్లాస్థాయిలో అచ్యుతాపురం హైస్కూల్ 8వ తరగతి విద్యార్థులు యవ్వాకుల జాహ్నవి సుధా అంజలి, కొత్తపల్లి పవిత్ర, 7వ తరగతి విద్యార్థి యడవల్లి శ్యాం శ్రీ చరణ్ క్విజ్ కామిటీషన్లో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించడంతో ఆ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## మాదకద్రవ్యాల నిరోధానికి పటిష్ట చర్యలు చేపట్టాలి..!!

### రాజంపేట సబ్ కలెక్టర్ భావన

వైయస్సార్ కడప,మార్చి 10: మత్తుపదార్థాల వినియోగం, విక్రయాలు,రవాణా ను అరికట్టడానికి జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాజంపేట సబ్ కలెక్టర్ భావన సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లాలో మత్తు పదార్థాల నివారణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై.. జిల్లా స్థాయి యాక్షన్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు,అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు, బద్వేలు, పులివెందుల ఆర్డిఓ లు చంద్రమోహన్,చిన్నయ్య, కడప మున్సిపల్ కమీషనర్ రాకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట సబ్ కలెక్టర్ భావన మాట్లాడుతూ....మాదక ద్రవ్యాల మూల సరఫరా రవాణాను అరికట్టేందుకు జిల్లాలో పటిష్టమైన నిఘా చర్యలు అవలంబించాలని తెలిపారు. విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వర్కర్లను లక్ష్యంగా చేసుకుని సరఫరా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని.. మాదకద్రవ్యాలు విక్రయాలు జరిగే చోట గట్టి నిఘా ఉంచాలన్నారు. మాదకద్రవ్యాల బారిన పడిన బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించాలని పోలీస్ శాఖ కు సూచించారు. బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు పునరావాసం కల్పించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాల గురించి స్కూల్స్, కాలేజ్ లలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అధిక ప్రాచుర్యం ఉన్న సామాజిక మాధ్యమాల్లో... డ్రగ్స్ నిరోధకం పై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. గ్రామ స్థాయిలో ఆశ వర్కర్, మహిళా పోలీస్, ఏ.ఎన్. ఎం., అంగన్వాడీ వర్కర్స్ ల సహకారంతో.. మత్తు పదార్థాల వినియోగంపై పర్యవేక్షణ చేయాలన్నారు. స్కూల్స్ మరియు కాలేజ్ ల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి మత్తు పదార్థాలు అమ్మకుండా చూడాలన్నారు. జిల్లాలో జూూ+బాజు టీమ్స్ ద్వారా మాదకద్రవ్యాల నిరోధకం, వాడకం పై ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టడం జరుగుతొందన్నారు. రిమ్స్ ప్రాంగణంలోని డి.అడ్డిక్షన్ సెంటర్ ను ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్టళ్ల నందు డ్రగ్స్ వినియోగం జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. స్కూల్స్, కాలేజ్, హాస్టల్స్, మరియు డాబాలలో, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్ లలో బోర్డ్ లు.. మత్తు పదార్థాల నివారించే చర్యలపై పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ పోరుమామిళ్లకి రాక.

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శోభన్ కుమార్ పిలుపు

కడప.పోరుమామిళ్ల:మార్చి 10: ఎంఆర్పిఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో ఎంఆర్పిఎస్,అందిన సమాచారం మేరకు ముందుగా తెలియజేసిన విధంగా బద్వేలు నియోజకవర్గంలోని కలసపాడు మండలం ముద్దంవారిపల్లె గ్రామానికి చెందిన సగిలి ఇమ్మానుయేలు మరియు కాశినాయన మండలం గంగనపల్లెకు చెందిన కందుల దిలీప్ అనే మాదిగ జాతి బిడ్డల అనుమానాస్పద మరణాలు ఎంతో దురదృష్టకరం. ఈ ఘటనలు మాదిగ జాతి మొత్తాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయి.బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి అండగా నిలబడేందుకు మహాజనుల ఆత్మబంధువు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి పర్యటన ఖరారైంది. ఈ నేపథ్యంలో బద్వేలు నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుదవారం అనగా 11-03-2026 ఉదయం 8:30 గంటలకు పోరుమామిళ్ళ అంబేద్కర్ సర్కిల్ వద్ద నుండి ప్రారంభమయ్యే అన్నగారి కాన్వాయ్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము.ముఖ్య గమనికఅన్నగారి ఆదేశం మేరకు రేపు ఖాజీపేటలో జరుగనున్న నిరసన సభపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సి ఉన్నందున ఆ ప్రాంత ముఖ్య నాయకులు ఎవరూ పోరుమామిళ్ళకు రావద్దని సూచించబడింది.బాధిత కుటుంబాలకు అండగా నిలుద్దాం న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిద్దాం. శోభన్ కుమార్ ఓబులాపురం మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గ సభ్యులు. పిలుపు ఇచ్చారు.

## ఈనెల 14 న భూ పంపిణీ అమలు చేయాలని కోరుతూ జిల్లా సదస్సును జయప్రదం చేయండి

### జిల్లా అధ్యక్షుడు జి శివ కుమార్, జిల్లా కార్యదర్శి అన్వేష్ డిమాండ్

బద్వేల్పో /రుమామిళ్ళ:మార్చి 10: జిల్లాలో భూమిలేని నిరుపేదలకు భూపంపిణీ అమలు చేయాలని ఈనెల 14 వ తేదీన కడప యు టి ఎఫ్ భవనంలో జిల్లాస్థాయిలో జరిగే భూ సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి శివకుమార్ వి.అన్వేష్ లు తెలిపారు. మంగళవారం ఉదయం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి శివకుమార్ అన్వేష్ మాట్లాడుతూ,రాష్ట్ర విభజన ఏర్పడినప్పటి నుంచి జిల్లాలో గ్రామీణ పేదలకు భూ పంపిణీకి నోచుకోలేదు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిపాలించిన టిడిపి వైసిపి కూటమి ప్రభుత్వాలు పేదలకు భూ పంపిణీ అమలు చేయక పోవడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో కాశి నాయన, కలసపాడు, పోరుమామిళ్ల అట్లూరు, బి కోడూరు, బ్రహ్మంగారి మఠం, ఒంటిమిట్ట, సిద్ధవటం, నందలూరు, పెండ్లిమర్రి, తదితర మండలాలలో ప్రభుత్వ భూములను రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు బంధువులు ధనవంతులు ఇతర జిల్లాలకు చెందిన వారు 14 సంవత్సరాలలో లక్ష ఎకరాల ప్రభుత్వ భూములు భూ అక్రమాలకు పాల్పడినారనీ అసైన్డ్ చట్టాన్ని ఉల్లంఘించి రెవెన్యూ అధికారులతో లాలూచీ పడి దొంగ పాస్ బుక్కులు పట్టాలు ఆన్లైన్లో నమోదు చేయించుకున్నారు బ్యాంకులలో లోన్లు పెట్టి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నారుకూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులో పెద్ద ఎత్తున భూముల అన్యకాంతమైన యని అర్జీలు వచ్చినాయి వాటిని పరిగణనలోకి తీసుకొని పోలీస్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి అనర్హుల వద్ద ఉన్న ప్రభుత్వ భూములన్నీ స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా 12సంవత్సరాలనుంచిసాగులో ఉన్న పేదలకు కూడా పట్టాలు మంజూరు చేయాలన్నారుగత 50 సంవత్సరాల నుంచి జడ్. హెచ్. డి.సి.సొసైటీ భూములు సాగుచేస్తున్న గోపవరం అట్లూరు మైదుకూరు ఖాజీపేట మండలాలకు చెందిన దళితులకు పట్టాలు ఆన్లైన్లో రైతు భరోసా క్రాఫ్ ఇన్సూరెన్స్ రుణమాఫీ తదితర సౌకర్యాలు కల్పించ కుండా నిర్లక్ష్యం వహించటం సమంజసం కాదన్నారు వెంటనే వారందరికీ పట్టాలు ఆన్లైన్లో రైతు భరోసా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యధావిధిగా అమలు చేయాలని కోరారు వి.బి.జి.రామ్ జీస్కీం వల్ల గ్రామీణ పేదలు తీవ్రంగా నష్టపోతారశీటు రాష్ట్ర ప్రభుత్వం పైన 40 శాతం నిధులు జమ చేయాల్సి ఉంటుంది కాబట్ట రాష్ట్రం పై తీవ్ర ప్రభావం పడుతుంది వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారుఇప్పటి వరకు జిల్లాలో ఉపాధి పనులు కూలీలకు పనులు కల్పించలేదు. గత సంవత్సరం ఉపాధి అధికారులు 50 రోజులకు మించి కూలీలకు పనులు కల్పించలేదఆగ్రహం వ్యక్తం చేశారనివారు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే పనులు కల్పించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఈనెల 14వ తేదీ కడప లో జరుగు జిల్లా భూ సదస్సులో ఆందోళన పోరాటాలను రూపొందిస్తామని తెలిపారు.

## ఒంటిమిట్ట రామయ్య కళ్యాణానికి రండి ఇన్చార్జ్ చమర్తికి డిప్యూటీ ఈఓ ఆహ్వానం

కడప /,ఒంటిమిట్ట. మార్చి:10 రాజంపేట పట్టణం/ నియోజకవర్గ పార్టీ కార్యాలయం రాజంపేట.



కడప జిల్లా, ఒంటిమిట్టకోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల లో భాగంగా ఏప్రిల్ 01/04/2026 తేదీ నిర్వహించే స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేయాలని డిప్యూటీ ఈఓ శివప్రసాద్ చమర్తి జగన్ మోహన్ రాజు ని ఆహ్వానించారు. మంగళవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను చమర్తికి అందజేశారు.

# కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రానికి మహర్దశ..!!

### ప్రతిపాదనలు సిద్ధం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ అధికారులు..!

### ఎట్టకేలకు ఫలించిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృషి..


### తిరుమల తిరుపతి దేవస్థానం దత్తత ఆలయంగా కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం ఎంపిక..!!


కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); శతాబ్దాల చరిత్ర ప్రసిద్ధిగాంచిన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రానికి మహర్దశ పట్టనుంది. ప్రభుత్వం నుండి, దేవదాయశాఖ అధికారులు నుండి వెలువడుతున్న ప్రకటనలు శుభసంకేతాలను, సూచనలు



గోచరిస్తున్నాయి. స్థానిక రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అసెంబ్లీలోకి అడుగుపెట్టిన నాటినుండి చేస్తున్న కృషికి ఫలితం దక్కిందని ఇటు కూటమి శ్రేణులతో పాటు శ్రీలక్ష్మీ నరసింహస్వామి భక్తులు, గ్రామస్తులు ఆనందాహర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే ప్రపంచ ప్రఖ్యాత హిందూ దేవాలయంగా విరాజిల్లుతున్న శ్రీ










తిరుమల తిరుపతి దేవస్థానం వారు కోరుకొండ క్షేత్రాన్ని దత్తత తీసుకునేందుకు సుముఖతను వ్యక్తం చేస్తూన్నట్లు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు బలరామకృష్ణ కోరుకొండ లోని తన కార్యాలయంలో మీడియా సమావేశంలో వెల్లడించారు. కోరుకొండ క్షేత్రం గురించి స్వామివారి మహిమాన్వితమైన చరిత్ర గురించి ఎమ్మెల్యే బలరామకృష్ణ అసెంబ్లీలో కూడా ప్రస్తావించిన విషయం విధితమే. కోరుకొండ క్షేత్రం అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం దత్తత తీసుకోవడమే పరిష్కారమని సీనియర్ అధికారులు,పండితుల సూచనల మేరకు ఎమ్మెల్యే 'బత్తుల' ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి చివరకు సాధించడం గమనార్హం.. ఇది ఎలా ఉండగా ఇప్పటికే కోరుకొండ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బలరామకృష్ణ ప్రభుత్వ నుండి అనుమతులు సాధించారు. స్థానిక బస్టాండ్ నుంచి స్వామి వారి ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులను అతి త్వరలోనే ప్రారంభించే దిశగా ప్రణాళికలు వేగవంతమయ్యాయి. అదేవిధంగా శ్రీ రంగనాథ స్వామి వారి నూతన ఆలయం శంకుస్థాపనలు కార్యక్రమాలు కూడా త్వరలోనే చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఇదిలావుండగా దశాబ్దానికి పైగా కోరుకొండ స్వామి వారి ఆలయాన్ని దత్తత తీసుకున్న అన్నవరం దేవస్థానం ఎంతో సమర్థవంతంగా ఇంతవరకు ఆలయంలో కార్యక్రమాలను, ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది. అయితే ప్రారంభంలో వారు



వాగ్దానం చేసినట్లుగా కోరుకొండ స్వామివారి ఆదాయాన్ని యధావిధిగా స్వామి వారి పేరుని బ్యాంకులో పొందుపరుస్తామని.. ఆలయ దూపదీప నైవేద్యాలతో పాటు ఉత్సవాల ఖర్చులను అన్నవరం దేవస్థానమే భరిస్తుందని గతంలో నిర్ణయించారు. వారు చెప్పిన విధంగా కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ఇంతవరకు ఎంత ఆదాయం నిలవ చేశారు..?? తెలియజేస్తూ... ఆ ఆదాయాన్ని స్వామివారి పేరిట బ్యాంకుల్లో ప్రజాప్రతినిధులు, ప్రజల సమక్షంలో జమ చేయాల్సిన అవసరం ఉందని భక్తులు కోరుతున్నారు. ఏది ఏమైనా కోరుకొండ క్షేత్రానికి, స్వామివారి ఆలయానికి మంచి రోజులు వచ్చాయనడంలో సందేహం లేదని భక్తులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అద్భుత శిల్ప కళకు నిలయం...

### చారిత్రాత్మక విశేషాల సమాహారం ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం



రాజంపేట /ఒంటిమిట్ట. మార్చి:10: కడప జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని పవిత్ర పుణ్య క్షేత్రంగా, సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే శ్రీ రామావతారంలో సీత, లక్ష్మణులతో కలిసి నడయాడిన ఒంటిమిట్టలో వెలసిన శ్రీ కోదండరామస్వామి ఆలయం అద్భుత శిల్ప సంపదకు నిలయంగా, చారిత్రాత్మక విశేషాల సమాహారానికి ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలోని శిల్పాలు విజయనగర కాలం శిల్పకళ వైభవాన్ని స్మరింపజేస్తాయి. ముఖ్యంగా రంగమండపంలోని యాళి స్తంభాలు దర్శనార్థులను ఆకట్టుకుంటాయి. భారీ గండశిలలను యాళి స్తంభాలుగా మలచిన తీరు శిల్పుల అపూర్వ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది. రాయల వంశ కాలంలో నిర్మితమైన అనేక ఆలయాలలో యాళి స్తంభాలు కనిపిస్తాయి. అయితే ఒంటిమిట్ట ఆలయంలో ఒక్కో స్తంభం మధ్యలో నిలువుగా ఖాళీ స్థలం ఉండి, అందులో ఒక వ్యక్తి కూర్చోగలిగే విధంగా ఉండటం ప్రత్యేకతగా నిలుస్తుంది. రంగమండపంలోని స్తంభాలపై పురాణ ఘట్టాలను ప్రతిబింబించే శిల్పాలు ఎంతో అందంగా



చెక్కబడి భక్తులను మంత్రముగ్ధులను చేస్తాయి. వాటిలో రెండు స్తంభాలు సంప్రదాయ పేట్రస్ శైలిలో ప్రత్యేకంగా తీర్చిదిద్దబడి ఆకర్షణీయంగా నిలుస్తాయి.

#### ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం చరిత్ర

పురాణాల ప్రకారం త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు సీతా లక్ష్మణ సమేతుడై దండకారణ్యంలో సంచరిస్తున్న సమయంలో, సీతాదేవి దప్పిక తీర్చేందుకు భూమిలోకి బాణం సంధించగా అక్కడ నీటి బుగ్గ ఉద్భవించింది. అదే నేటి ఒంటిమిట్టలోని పవిత్ర రామతీర్థంగా భావిస్తారు. రావణ సంహారం కోసం శ్రీరాముడికి సహకరించిన జాంబవంతుడు సేవించిన శ్రీ సీతా లక్ష్మణ సమేత రామచంద్రుడే నేడు ఒంటిమిట్ట ఆలయంలో కొలువై ఉన్నారని భక్తుల విశ్వాసం. ఒకే రాతిపై శ్రీ సీతారామ లక్ష్మణుల విగ్రహాలు చెక్కబడినందున ఈ ప్రాంతాన్ని "ఏకశిలా నగరం" అని కూడా పిలుస్తారు. ఆలయంలోని శాసనాల ప్రకారం ఈ దేవాలయ నిర్మాణం 14వ శతాబ్దంలో ప్రారంభమై 17వ శతాబ్దానికి పూర్తయింది. 1356లో బుక్కరాయలు ప్రారంభించిన ఈ నిర్మాణాన్ని అనంతరం విజయనగర రాజులు, మట్లి రాజులు అభివృద్ధి చేశారు. అంతరాలయం, రంగమండపం, మహా ప్రాంగణం, గోపురాలు వంటి నిర్మాణాలు ఈ కాలంలో నిర్మితమయ్యాయి.

#### ఎందరో కవులకు నిలయం ఒంటిమిట్ట



ఒంటిమిట్ట క్షేత్రం ఎందరో మహాకవులకు ప్రేరణనిచ్చిన పుణ్యభూమిగా ప్రసిద్ధి చెందింది. మహాకవి శ్రీ పోతన మాత్యులు ఇక్కడే భాగవతాన్ని తెలుగులోకి అనువదించినట్లు విశ్వసిస్తారు. అయ్యలరాజు తిప్పయ్య ఒంటిమిట్ట శ్రీ కోదండరామునిపై రఘువీర శతకం రచించి అంకితం చేశారు. రామభద్రకవి రామాభ్యుదయం రచించారు. నల్లకాల్వ అయ్యప్ప ఒంటిమిట్ట రాముని అనుగ్రహంతో వరకవిగా ప్రసిద్ధి పొందారు. ఉప్పుగుండూరు వేంకటకవి దశరథరామ శతకం రచించారు. ఆంధ్రవాల్మీకిగా ప్రసిద్ధిగాంచిన వావిలికొలను సుబ్బారావు ఆంధ్రవాల్మీకి రామాయణంను రచించారు. తాళ్లపాక అన్నమయ్య శ్రీరాముని మహిమను కీర్తిస్తూ అనేక సంకీర్తనలు ఆలపించారు.

#### 2015 సెప్టెంబర్ 09న టిటిడిలో విలీనం

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయం రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉండగా, 2015 సెప్టెంబర్ 09న టిటిడిలో విలీనం అయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఒంటిమిట్టలో రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 01వ తేదీన శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చురుకుగా చేపడుతోంది.

#### శ్రీ సీతారాముల కల్యాణం వైభవం

ప్రతి ఏడాది శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని టీటీడీ ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమ విధానంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు శ్రీ సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర నిర్వహిస్తారు. అనంతరం అర్చకులు భగవత్ ప్రార్థనతో ప్రారంభించి విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. తదుపరి వస్త్ర సమర్పణ, మధుపర్కం, మహాసంకల్పం, కన్యాదానం జరుగుతాయి. అనంతరం జీలకర్ర––బెల్లం, మాంగల్యపూజ, అక్షతారోపణం, మాలపరివర్తనం వంటి మంగళకార్యాలు నిర్వహించి వేదాశీర్వాదాలతో శ్రీ సీతారాముల కల్యాణం ఘనంగా ముగుస్తుంది. కల్యాణం అనంతరం భక్తులకు ముత్యాలతో కూడిన తలంబ్రాలను టీటీడీ అందజేస్తుంది

# మత సంప్రదాయాలను గౌరవిస్తూ.. పండుగలను జరుపుకోవాలి..!!

### జిల్లా శాంతి కమిటీ సమావేశంలో జేసీ డా.నిధి మీనా

వైయస్సార్ కడప,మార్చి 10 : భిన్నత్వంలో ఏకత్వం భారతదేశము యొక్క ప్రత్యేకత అని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు... జిల్లాలో రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగల నిర్వహణపై జేసీ డా.నిధి మీనా అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాజంపేట సబ్ కలెక్టర్ భావన,జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు, బద్వేలు, పులివెందుల ఆర్ డి ఓ లు చంద్రమోహన్,చిన్నయ్య, కడప మున్సిపల్ కమీషనర్ రాకేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... మత సంప్రదాయాలను గౌరవిస్తూ.. శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో.. భక్తి భావంతో రంజాన్,ఉగాది, శ్రీరామనవమి పండుగలను నిర్వహించుకునేలా.. జిల్లా శాంతి కమిటీ సభ్యులు సమన్వయ సహకారాలు అందించాలని తెలిపారు. శాంతియుత,ఆనంద వాతావరణంలో, ఒకరి మతాచారాలను మరొకరు గౌరవించుకుంటూ భక్తి శ్రద్ధలతో రంజాన్, ఉగాది, శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించుకుకోవాలని.. శాంతి కమిటీ సంఘం సభ్యులను ఆదేశించారు. అందు కోసం... అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పండుగ ఏర్పాట్లు, ఉత్సవాలు సజావుగా జరిగేలా ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. మత సామరస్యానికి ప్రతీకగా.. అన్ని మతాల ప్రజల సహకారంతో..



మజీద్ లు, ఈద్గాలు,దేవాలయాల వద్ద ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రార్థనలు, పూజలు జరిగేలా చూడాలన్నారు.పండుగ వేడుకల సమయంలో ఆలయాలు,మజీద్ ల అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు.ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే.. వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచార మివ్వలన్నారు.అనవసరమైన విషయాలనుఅత్యుత్సాహంతో.. సోషల్ మీడియాలలో పోస్టు చేయడం వంటి చర్యలను అరికట్టేలా శాంతి కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ విషయంలో పోలీసు శాఖ అప్రమత్తంగా వుండాలన్నారు. పోలీస్ శాఖ ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. రంజాన్,ఉగాది, శ్రీరామ నవమి పండుగ వేడుకలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతి భద్రతల కు,మత సామరస్యానికి ఇబ్బంది కలగకుండా ప్రార్థనలు,పూజలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను శాంతి కమిటీ సభ్యులు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పండుగ దినాల్లో నిరంతర నీటి సరఫరా,విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లపై.. పలువురు శాంతి కమిటీ సభ్యుల అభిప్రాయాలను జేసీ స్వీకరించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.... ఉగాది పండుగ తో పాటు రంజాన్ శ్రీరామనవమి పండుగలు వరుస క్రమంలో ఉన్నందున ప్రజలందరూ మత సామరస్యాన్ని పాటిస్తూ వేడుకలు జరుపుకోవాలని అన్నారు.జిల్లాలో మసీదులు దర్గాల వద్ద శాంతియుత వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మైనారిటీ శాఖ జిల్లా అధికారి హిదియతుల్లా,శాంతి కమిటీ సభ్యులు, పోలీసు శాఖ, వివిధ శాఖల అధికారులు, దేవాదాయ శాఖ,మైనారిటీ అధికారులు, పలువురు అలయ అర్చకులు,మౌజమ్ లు తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల లక్ష్మి మాధవస్వామి తిరుణాల మహోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి




కర్నూలు ప్రతినిధి మార్చి 10: కోడుమూరు నియోజకవర్గం కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ గోరంట్ల లక్ష్మి మాధవస్వామి తిరుణాల మహోత్సవం వేడుకల్లో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు.భక్తులందరికీ ముఖ్యంగా కోడుమూరు నియోజకవర్గ ప్రజలకు స్వామివారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షిస్తూ గోరంట్ల గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఆలయం లో పూజలు నిర్వహించిన తర్వాత శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి మాధవస్వామి రథమును దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ముఖ్యంగా మంగళవారం సాయంకాలం జరిగే శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి మాధవ స్వామి రథోత్సవ కార్యక్రమం ఎలాంటి అవాంచచనీయ ఘటనలు జరగకుండా భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని ఆలయ కమిటీ వారికీ, ఉత్సవ కమిటీకి,పోలీస్ సిబ్బందికి,అధికారులకు ఆదేశాలివ్వడమైనది.గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# గూడూరు,కోడుమూరు మండలాల్లో ఆప్టా విస్తృతంగాసభ్యత్వ నమోదు



కర్నూలు ప్రతినిధి మార్చి 10: ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు నాయకత్వం లో ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ( ఆప్టా) సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం పెంచికలపాడు, గుడిపాడు,గూడూరు, పులకుర్తి, కల్లాపరి మొదలైన గ్రామాల యందు వున్న ఉన్నత పాఠశాల లు మరియు ప్రాథమిక పాఠశాల ల యందు పని చేయుచున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయి నులచే నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు ఆయా పాఠశాల ల ఉపాధ్యాయుల యొక్క సమస్య లను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.వారి యొక్క సమస్య ల పై ఉన్నత అధికారులను ఫోన్ యందు సంప్రదించి అప్పటికప్పుడు పరిష్కారం చేయడం జరిగింది.గూడూరు మండలం మరియు కోడుమూరు మండలంలో జరిగిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు, రాష్ట్ర గౌరవ సలహాదారుడు పి రాజసాగర్, కర్నూలు జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, కోడుమూరు మండల అధ్యక్షుడు ప్రసాద్,గూడూరు మండలం అధ్యక్షుడు బేగ్ మరియు కర్నూలు మండల అధ్యక్షుడు నాగార్జున పాల్గొన్నారు.

# యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడంలో నైపుణ్య శిక్షణకు ఎంతో ప్రాధాన్యత



కర్నూలు ప్రతినిదిమార్చి 10: కర్నూలులోని పసుపుల గ్రామ పరిధిలో గల జి పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో భారత ప్రభుత్వ మైనారిటీ ఆఫ్ మైనారిటీ అఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పీఎం వికాస్ పథకం కింద మైనారిటీ సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మైనారిటీ శాఖ మాత్యులు ఎన్ఎండి ఫరూక్ తో పాటు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో నైపుణ్య శిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కార్యక్రమం ద్వారా యువత కొత్త నైపుణ్యాలను నేర్చుకుని స్వయం ఉపాధి అవకాశాలు పొందగలరని తెలిపారు.యువత తమ ప్రతిభను పెంపొందించుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జి పుల్లయ్య , కళాశాల ప్రతినిధులు మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# కర్నూలు మార్కెట్ యార్డులో చలివేంద్రం ఏర్పాటు



కర్నూలు ప్రతినిధి మార్చి10: కర్నూలు మార్కెట్ యార్డ్ నందు నెలకొల్పిన చలివేంద్రములను అధ్యక్షులు గోల్కొండ అజ్మత్ బి, ఉపాధ్యక్షులు శేషగిరిశెట్టి మరియు సెలెక్షన్ గ్రేడ్ సెక్రెటరీ జయలక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డుకు వాము, వేరుశనగలు, కందులు, మినుములు లాంటి పంట ఉత్పత్తులు చాలా ఎక్కువగా వస్తున్నాయని ఆ పంటలు తెచ్చే రైతులు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా మినరల్ వాటర్ తో నాలుగు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని శుభ్రమైన మినరల్ వాటర్ ను వినియోగించుకోవాలని రైతులను కార్మికులను వ్యాపారులను కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎ.మారుతి శర్మ, కాశపోగు సువార్తమ్మ, జయశ్రీ యాదవ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ఇచ్చిన అల్పాహార విందులో పాల్గొన్న

## ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు ప్రతినిది మార్చి 10: ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఉదయం పలు రాష్ట్రాల ఎంపీలకు ఇచ్చిన అల్పాహార విందు లో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సి.పి రాధకృష్ణన్, మాజీ ప్రధాని హెచ్.డి దేవగౌడ, కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్,జె.పి నడ్డా, నిర్మలా సీతారామన్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, హర్యానా, ఉత్తరప్రదేశ్ మరియు పంజాబ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీ లు హాజరయ్యారు.పార్లమెంట్ సమావేశాల సందర్భంగా వివిధ రాష్ట్రాల ఎంపీలతో సమన్వయం పెంచుకోవడానికి రాష్ట్రపతి ఏర్పాటు చేసిన ఈ సంప్రదాయ విందు, రాజకీయాలకు అతీతంగా ఎంపీ ల మధ్య సఖ్యతను పెంపోందించేలా సాగిందన్నారు.

# నిబంధనలు పాటించని నర్సింగ్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి

## ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల డిమాండ్




కర్నూలు ప్రతినిధి మార్చి 10: కర్నూలు జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న నర్సింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిలు షాబీర్ భాష, శ్రీనివాసులు డిమాండ్ చేశారు.మంగళవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో షాబీర్ భాష, శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ నర్సింగ్ కాలేజీలు ఒక కాలేజీకి అనుమతి తీసుకొని రెండు మూడు కాలేజీలు నిర్వహిస్తున్నారని దీనిపైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తూ ఉండడంతో ఇదే అదునుగా మేనేజ్మెంట్ పెట్టరేగిపోతుందని ఇలాంటి వాటిని వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో చెల్లించకపోవడంతో అదే అదునుగా తీసుకొని మేనేజ్మెంట్, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అలాట్మెంట్ కార్డు తీసుకొని కళాశాలకు వెళ్తే ఫీజు మొత్తం చెల్లిస్తేనే సీటు కేటాయిస్తామని మేనేజ్మెంట్ చెప్తా ఉందని దీనివల్ల పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అప్పుల పాలయ్యే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని బాధలు ఓర్చుకొని కళాశాలలో జాయిన్ అయినా స్టూడెంట్స్ నుండి క్లినికల్ ఫీజులు , అప్రెంటిస్ ఫీజులు అంటూ, డ్రెస్ ఫీజు, వ్యాన్ ఫీజు, ల్యాబ్ ఫీజు ఇలా ముక్క పిండి వసూలు చేయడమే కాకుండా విద్యార్థులు ఏదైనా కారణం చేత ఒక్కరోజు కళాశాలకు రాకపోయినా 100, 150 ఫైన్ వేస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఈ సమస్యల పైన ఎవరైనా విద్యార్థులు ప్రశ్నిస్తే ఇంటర్నల్ మార్క్స్ లో తగ్గిస్తామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు.మరి కొన్ని కళాశాలలో అనుమతులు తీసుకున్న బిల్డింగ్లలో కాకుండా ఎలాంటి మౌలిక వసతులు లేని, అర్హత కలిగిన సిబ్బందిని నియమించుకోకుండానే అర్హత లేని వ్యక్తులతో తరగతులు బోధిస్తూ విద్యార్థులకు న్యాయమైన విద్య అందించకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని విమర్శించారు.కావున ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, నర్సింగ్ కాలేజీలకు సంబంధించిన అధికారులు వీటి పైన విచారణ జరిపించి ప్రభుత్వ నిబంధనలను పాటించని, అర్హత కలిగిన ఫ్యాకల్టీ లేని,కళాశాలలను సీజ్ చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా కళాశాల ముందు ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బి నాగరాజు,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వీరేశు, నగర అధ్యక్ష కార్యదర్శులు అభి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు చిన్నమ్మ మృతి



కర్నూలు ప్రతినిధి మార్చి 10: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు చిన్నాన్న కుటుంబం ప్రయాణిస్తున్న కారు కు రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.తెలంగాణ రాష్ట్రం ఉండవెల్లి మండలంలోని కంచిపాడు జమ్ములమ్మ ఆలయానికి కారులో వెళ్తుండగా, ఉండవెల్లి వద్ద అడ్డువచ్చిన బైకును తప్పించబోయి చెట్టును ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎంపీ చిన్నమ్మ మణెమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాగా , చిన్నాన్న మద్దిలేటి, చిన్నాన్న కుమారుడు నాగరాజు కు స్వల్ప గాయాలయ్యాయి.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో భాగంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ నాగరాజు, రోడ్డు ప్రమాదంలో చిన్నమ్మ మృతి చెందడం పై తీవ్ర దిగ్భ్రాంతి కి గురయ్యారు.హుటాహుటిన ఢిల్లీ నుంచి కర్నూలు కు బయలుదేరారు.. మణెమ్మ మృతితో ఎంపీ ఇంట తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.ఘటన పై కేసు నమోదు చేసుకున్న ఉండవెల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బీసీ వర్గాలకు ఇచ్చిన రాజ్యసభ స్థానాలను మళ్లీ బీసీలకే కేటాయించాలి

## కొత్తపేట నియోజకవర్గ టీడీపీ యువనాయకులు బొక్కా ప్రసాద్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట : ఆంధ్రప్రదేశ్‌లో గతంలో బీసీ వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ కేటాయించిన రాజ్యసభ స్థానాలు ప్రస్తుతం ఇతర వర్గాలకు ఇవ్వబడుతున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయని కొత్తపేట నియోజకవర్గ టీడీపీ యువనాయకులు బొక్కా ప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలో నిజమైన సామాజిక న్యాయం అమలుకావాలంటే బీసీ వర్గాలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.లి బీసీ సామాజిక వర్గాల అభివృద్ధిలో ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ స్థానం ప్రత్యేకమని ఆయన అన్నారు. బీసీల రాజకీయ భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపు, బీసీ రక్షణ చట్టం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ నాంది పలికిందని కొనియాడారు. గతంలో బీసీలకు కేటాయించిన రాజ్యసభ స్థానాలను మళ్లీ అదే వర్గాలకు కేటాయించడం ద్వారా వారి రాజకీయ భాగస్వామ్యాన్ని ప్రభుత్వం కొనసాగించాలని ఆయన కోరారు. కూటమి పొత్తు కారణంగా కొంతమంది బీసీ నాయకులు తమ సీట్లను త్యాగం చేసిన విషయం తెలిసిందే అని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో బీసీ వర్గాలు అధిక శాతం ఉన్నప్పటికీ వారికి రాజకీయ అవకాశాలు తక్కువగా లభిస్తున్నాయని ఆయన అన్నారు. త్వరలో ఖాళీ కానున్న పిల్లి సుభాష్ చంద్ర బోస్ రాజ్యసభ స్థానాన్ని మళ్లీ బీసీ వర్గానికే కేటాయించాలని కూటమి ప్రభుత్వాన్ని బొక్కా ప్రసాద్ కోరారు. సామాజిక న్యాయం మరియు సమాన అవకాశాల కోసం ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుని బీసీ వర్గాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




తాళ్లరేవు మార్చి 10: తాళ్లరేవు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. అదేవిదంగా పదవ తరగతి పరీక్షలకు హాజరవుతోన్న విద్యార్థులకు వాసవీ క్లబ్ స్టేట్ సెక్రటరీ ప్రగల్లపాటి నాగమణి, క్లబ్ అధ్యక్షురాలు గుండు సీత, కార్యదర్శి కొమ్మూరి రత్న మాల, ట్రెజరర్ సామా అన్నపూర్ణ, తదితరుల చేతులమీదుగా కిట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో మహిళలు సమాన అవకాశాలు పొందేలా, సాధికారత సాధించేవిధంగా ప్రతీఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి



తాళ్లరేవు మార్చి 10: సావిత్రి భాయి పూలే వర్ధంతి కార్యక్రమం మంగళవారం కోరంగి పంచాయతీ సీతారామపురంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కే. ఈశ్వరిబాయి టీ.ఈశ్వరరావు ఏ.బాబురావు తదితరులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆ రోజులలో అనేక అవమానాలను భరించి బాలికలు స్త్రీలకు విద్యను నేర్పించిందని, స్త్రీలు బయటకు రాకూడదు, చదువుకోకూడదు మహిళలకు హక్కులు లేని రోజులలో అప్పుడున్నటువంటి వ్యవస్థను ఎదిరించి ఆమె భర్త ఆమె ఎన్నో ఒడిదుడుకులను కష్టనష్టాలను ఎదుర్కొని బలహీన వర్గాల మహిళలకు చదువు నేర్పించడంలో ముందున్నారని అన్నారు.ఆమె యొక్క త్యాగాలను మనం గుర్తించుకుని ఈ సమాజంలో మహిళలు ఎదుగుదలకు బలహీనవర్గాల ఎదుగుదలకు అందరూ కృషి చేయాలని కోరారు.

# కోచింగ్ శిబిరాన్ని ప్రారంభించిన మల్లాడి



యానాం, మార్చి. 10.: మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో యానాం ఓల్డ్ ఏజ్ హోమ్ ద్వారా నిర్వహిస్తున్న LDC, UDC ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్ శిక్షణ శిబిరాన్ని మల్లాడి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. LDC, UDC పోస్టులకు ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఉచిత స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు మధ్యాహ్న భోజనం మరియు సాయంత్రం అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థులకు హైదరాబాద్, విజయవాడ, నెల్లూరు మరియు యానాం ప్రాంతాల నుండి వచ్చిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ అందించబడుతుందని తెలిపారు. స్టడీ మెటీరియల్ తెలుగు మీడియం మరియు ఇంగ్లీషు మీడియంలో అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. యానాం ప్రాంతానికి చెందిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, యానాం యువతకు ప్రభుత్వం నుంచి పెద్దగా సహకారం లేకపోయినా సరే వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో అనేక సంవత్సరాలుగా యానాం ఓల్డ్ ఏజ్ హోమ్ ద్వారా ఈ కోచింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులు ఒకసారి తమ కుటుంబ పరిస్థితి ఏమిటి, ఈ ఉద్యోగం మనకు ఎంత అవసరం అనే విషయాన్ని గుర్తు చేసుకుంటే చదువుపై మరింత పట్టుదల వస్తుందని చెప్పారు. అందరూ కష్టపడి చదివి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.



# రాజోలు మార్కెట్ యార్డ్ కు నూతన పాలకమండలి ఏర్పాటు



రాజోలు, మార్చి 09: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మార్కెట్ యార్డ్ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. చైర్మన్‌గా కేతా వెంకటలక్ష్మి, వైస్ చైర్మన్‌గా చోడిశెట్టి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల సంక్షేమం కోసం మార్కెట్ యార్డుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలియజేసారు. అన్నదాతలకు మెరుగైన సౌకర్యాలు అందేలా కృషి చేయాలని నూతన పాలకవర్గానికి సూచించారు. టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన చైర్ పర్సన్ కేతా వెంకటలక్ష్మి మార్కెట్ యార్డ్ అభిరుద్ధికి, రైతుల మెరుగైన సౌకర్యాల కల్పనకు అన్ని విధాలా కృషి చేస్తానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాజోలు శాసనసభ్యులు దేవ వర ప్రసాద్, టీడీపీ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య, ఇతర ప్రజాప్రతినిధులు, టీడీపీ సీనియర్ నాయకులు కారు శ్రీను, కడలి వెంకటరత్నం, యెనుమల సింహాచలం, యెనుమల శ్రీధర్, ముప్పర్తినాని, చాగంటి స్వామి మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బాలికలకు హెచ్.పీ.వీ టీకా వేయించటం తప్పనిసరి




అమలాపురం, మార్చి 10: దేశంలో పెరిగిపోతున్న గర్భాశయ క్యాన్సర్ ను నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. బాలికలకు హెచ్.పీ.వీ టీకాలు ఇప్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమం పై అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ అక్కడి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎక్కువగా కృషి చేస్తున్నారు.14--15 ఏళ్ల బాలికలకు హెచ్.పీ.వీ టీకా వేయించడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, పీ.హెచ్.సీలు, సీ.హెచ్.సీ ల్లో 3 నెలలపాటు ఉచితంగా టీకాలు అందిస్తారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు టీకా వేయించి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తోడ్పడాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలే నేటి సమాజానికి అవసరం...

## విజయనగరం జిల్లా ఎస్సీ ఎస్టీ మైనారిటీ కులాల ఐక్యవేదిక నాయకులు...



విజయనగరం, మార్చి 10: విజయనగరం, ప్రజా గ్రంథాలయంలో మంగళవారం అమరజీవి మహాత్మ సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు చోడి ఆదినారాయణ, పి షణ్ముఖరావు, టీవీ దుర్గారావు మాట్లాడుతూ సామాజిక రుగ్మతల మీద అలుపెరగని పోరాటం చేసిన యోధురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రిబాయి పూలే ఈమె భర్త జ్యోతిరావు పూలే సామాజిక మార్పునకు అనేక పాఠశాలలు, ఏర్పాటు చేసి బాల బాలికలు, మహిళలు విద్యావంతులు కావడానికి దోహదం పడ్డారని శ్లాఘించారు. ఎంతోమంది బీసీ బిడ్డలకు, దళితులు ఆదివాసీలకు అక్షరాలు నేర్పించి జ్ఞానం పెంచేందుకు కృషి చేసిన మహనీయులని కొనియాడారు. సమాజంలో ఎన్నో అసమానతలను, అవమానాలను ,దిగిమింగి మంచి సమాజం మార్పు కోసం జీవితాంతం పోరాటం చేసి తనువులు బాసిన మహనీయుడని అన్నారు. నేటి సమాజానికి వీరి యొక్క ఆలోచన ఆశయాలు దేశానికి శరణ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీను, వెంకటేష్, లక్ష్మీ, ప్రదీప్ మొదలగువారు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానంపై కొనసాగుతున్న చర్చ




న్యూఢిల్లీ : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తొలగింపుపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం చర్చ ప్రారంభమైంది. కాంగ్రెస్‌ఎంపి మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ కోసం 10 గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్‌నిర్వహించనున్నారు. ఈ తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రత్యేక స్పీకర్‌ను నియమించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. దీంతో కేంద్రం సీనియర్ ఎంపి, చైర్‌పర్సన్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ప్రస్తుతం ఆయన నేతృత్వంలో తీర్మానంపై లోక్‌సభలో చర్చ కొనసాగుతోంది. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగిస్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు.

## బల్క్ మెసేజ్‌లపై దాఖలైన పిటిషన్‌లను కొట్టివేసిన కేరళ హైకోర్టు




తిరువనంతపురం : పినరయి విజయన్ ప్రభుత్వ 'విజయాలను' హైలెట్ చేస్తూ .. ప్రభుత్వ ఉద్యోగులకు, ఇతరులకు పంపుతున్న స్వచ్ఛంద, బల్క్ మెసేజ్‌లపై దాఖలైన పిటిషన్‌లను కేరళ హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. విచారణలో భాగంగా.. ఈ అంశం పరిష్కారమయ్యేంత వరకు అటువంటి మెసేజ్‌లను ప్రసారం చేయబోమని ప్రభుత్వం చేసిన హామీని పరిగణనలోకి తీసుకున్న కోర్టు.. ఈ సందేశాలను (కరువుభత్యం, ఇంటి అద్దెభత్యానికి సంబంధించినవి) 'రాజకీయ ప్రచారం'గా పరిగణించలేమని పేర్కొంది. ఉద్యోగులకు సంబంధిత విషయాలను తెలిపే ఒక మార్గంగా వాటిని పరిగణించవచ్చని వెల్లడించింది. జనరల్ అడ్మినిస్ట్రేటివ్ విభాగానికి చెందిన ఉద్యోగి మరియు మలప్పురంలోని ఒక కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఈ పిటిషన్లను దాఖలు చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కార్యాలయం ప్రభుత్వ ఉద్యోగులు, జడ్జీలు మరియు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వ్యక్తిగత డేటాను అనధికారింగా వినియోగించుకుని పెద్ద సంఖ్యలో మెసేజ్‌లను పంపుతోందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు.ం

## గురుగ్రామ్‌లో కూలిన గోడ.. ఏడుగురు కార్మికులు మృతి



గురుగ్రామ్ : గురుగ్రామ్‌లో నిర్మాణంలో ఉన్న గోడ కూలడంతో ఏడుగురు మరణించారు. మరో నలుగురు గాయపడినట్లు అధికారులు తెలిపారు. హర్యానాలోని గురుగ్రామ్ సిధ్రావాలి ప్రాంతంలోని సిగేచర్ గ్లోబల్ సొసైటీలో సోమవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి పెద్ద శబ్దంతో గోడకూలిపోయింది. సుమారు 15మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. యంత్రాల సాయంతో శిథిలాలను తొలగించారు. గంటపాటు కొనసాగిన సహాయక చర్యల తర్వాత, కార్మికులను బయటకు తీసి సమీపంలోని ఆస్పత్రికి తరలించామని అధికారులు తెలిపారు. ఏడుగురు కార్మికులు మరణించారని వైద్యులు నిర్ధారించాని అన్నారు. తీవ్రంగా గాయపడిన మరో నలుగురు కార్మికులు చికిత్స పొందుతున్నారని అన్నారు. నిర్మాణ సంస్థ అధికారులెవరూ స్పందించలేదని, ఫిర్యాదులు వినలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## సుప్రీంకోర్టుకి క్షమాపణలు తెలిపిన ఎన్‌సిఇఆర్‌టి




న్యూఢిల్లీ : 8వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి)' మంగళవారం సుప్రీంకోర్టుకి బహిరంగ క్షమాపణలు తెలిపింది. న్యాయవ్యవస్థలో 'అవినీతి'గురించి పాఠ్యపుస్తకంలో ప్రస్తావించడంపై సుప్రీంకోర్టు రెండు వారాల క్రితం ఎన్‌సిఇఆర్‌టిని మందలించిన సంగతి తెలిసిందే. ఈ అధ్యాయంపై సుమోటోగా కేసు నమోదు చేసిన సుప్రీంకోర్టు.. పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. "ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ మరియు సభ్యులు పుస్తకంలో ప్రకటించిన అద్యాయం కి బేషరతుగా మరియు తగిన అర్హతతో కూడిన క్షమాపణలు చెబుతున్నాం. మొత్తం పుస్తకం ఉపసంహరించబడింది. అందుబాటులో లేదు" పేర్కొంది. "ఈ కారణంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. సభ్యుల అవగాహనకు అభినందిస్తున్నాం" అని పేర్కొంది. "విద్యా సమాచారంలో ఖచ్చితత్వం, సున్నితత్వం మరియు బాధ్యతతో కూడిన అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఎన్‌సిఇఆర్‌టి కట్టుబడి ఉంది" అని పేర్కొంది.

## హింస, బెదిరింపులకు తావులేకుండా ఎన్నికలు నిర్వహించాలి




కోల్‌కతా : పశ్చిమబెంగాల్‌లో హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై ఇసి రెండు రోజుల పాటు సమీక్ష సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు భయం లేదా పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఓటింగ్ శాతం అధికంగా ఉందని, ఓటర్లు మరియు ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవిస్తారని అన్నారు. శాంతియుతంగా, స్వేచ్ఛాయుతమైన వాతవారణంలో పోలింగ్ జరిగేలా చూడాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# పేరు మాయని మనిషి



అసలైన సాహిత్యజీవికి వర్తమానం ఎలాంటి కిరీటమూ పెట్టకపోవచ్చు, కానీ చరిత్ర అతడిని తగిన విధంగా ఆశీర్వదిస్తుందనడానికి ఐజాక్ బేబెల్ జీవితమే ఉదాహరణ. అయితే ఆ వర్తమానపు విషాదం చరిత్ర ఎప్పటికీ తుడుచుకోలేని మచ్చ. ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో భాగమైన ఉక్రెయిన్‌లో జన్మించిన ఈ యూదు తన మాతృభాష యిడ్డిష్‌ను కాదని రష్యన్‌ను రచనా భాషగా ఎంచుకున్నాడు. సోవియట్ రష్యా ఆకాంక్షలకు అనుగుణంగా నిలిచాడు. పోలిష్--సోవియట్ యుద్ధ సమయంలో రచయిత గోర్కీ సూచన మీద పాత్రికేయుడిగా పనిచేసిన బేబెల్ ఆ యుద్ధం తాలూకు చీకటి, బీభత్సాల చేదు వాస్తవికతను 'రెడ్ కావల్రీ' కథలుగా అందించాడు. 1926లో తొలిసారి ప్రచురితమైన ఈ కథలకు ఇది శతాబ్ది సంవత్సరం. అత్యంత సంక్షిప్తంగా రాయడం, ఉన్నట్టుండి కథను మరో తలంలోకి కొనిపోవడం, 'సాల్ట్' కథ గురించి బోర్హెస్ అన్నట్టు-- కవిత్వానికే సాధ్యమై మననానికి వీలుండే లయను కథలో సాధించడం బేబెల్ గొప్పతనం. రెడ్ కావల్రీ, తను పుట్టి పెరిగిన ఒడెస్సా పట్టణం నేపథ్యంలో 'ఒడెస్సా స్టోరీస్', ఇంకా రెండు నాటకాలు, ఒక సినిమాకు స్క్రీన్‌ప్లే మాత్రమే రాసిన బేబెల్(1894--1940) వచనంలో కరుణ, కాఠిన్యం కలగలసి మనసును మెలిపెడతాయి. యుద్ధభూమి తాలూకు బహుముఖ పార్శ్వ?వలనూ, అత్యంత సున్నితమైన మనిషి కూడా అనూహ్య కార్యాలకు సిద్ధమయ్యే విపరిణామాలనూ ఆయన చిత్రించాడు. సాధారణ జీవితం గడపాలని కోరుకుంటూ రాజకీయ సుడిగుండంలో చిక్కుకున్న నిస్సహాయ మానవులు అందులో కనబడతారు. చావు వాసన వేసే కథలు ఆయనవి! యుద్ధం అనేది యుద్ధ క్షేత్రానికే పరిమితమై ఉండదని కూడా ఈ కథలు చెబతాయి. కమ్యూనిస్టు వ్యతిరేకి కాకపోయినా బేబెల్ ప్రాపగాండా వ్యతిరేకి. దాంతో విమర్శను తట్టుకోలేని రాజ్యం ఆయన్ని సోవియట్ యూనియన్‌లో 'నాన్--పర్సన్' చేయడానికి పూనుకుంది. 1933 నుంచే ఆయన పుస్తకాలను ఉపసంహరించడం మొదలైంది. స్టాలిన్ హయాంలోని 'సామ్యవాద వాస్తవికత'కు తగ్గట్టుగా రచయితలు తమ పాత రచనలను తిరగరాస్తున్న వేళ, తనను తాను సరిచేసుకోవడం ఇష్టంలేని బేబెల్ మౌనం అనే కొత్త సాహిత్య ప్రక్రియలో రాణిస్తున్నానని చెప్పుకొన్నాడు. ఇక 'ప్రజా శత్రువు'గా అరెస్టయిన తర్వాత బేబెల్ మీద ట్రాట్స్‌కీయిస్టు, ఉగ్రవాదం, గూఢచర్యం లాంటి కేసులు పెట్టారు. ఆయన పేరును సాహిత్య నిఘంటువుల్లోంచీ, ఎన్‌సైక్లోపీడియాలోంచీ తొలగించారు. ఆయన గురించి ఏ సాహిత్య కార్యక్రమంలోనూ ఎత్తడానికి లేదు. బేబెల్ అనే మనిషి లేనట్టుగానే వ్యవహరించారు. ఆధునిక సోషల్ మీడియా యుగంలో జడలు విప్పిన 'క్యాన్సిల్ కల్చర్' అనేదానికి ఆ కాలంలో బీజాలున్నాయి. 1940 జనవరి 16న పార్టీకీ, సోవియట్ ప్రభుత్వానికీ శత్రువులైన 457 మంది జాబితా స్టాలిన్‌కు అందింది. అందులో బేబెల్ సహా 346 మందిని కాల్చేయాలన్న సిఫారసు ఉంది. జనవరి 27న మధ్యాహ్నం 1:30కు 45 ఏళ్ల బేబెల్‌కు కాల్చివేత శిక్ష అమలైంది. బేబెల్ సమగ్ర రచనలను ఆంగ్లంలోకి అనువదించిన పీటర్ కాన్‌స్టంటీన్ ఈ మరణ శిక్షను 'ఇరవయ్యో శతాబ్ద సాహిత్యపు అతి దారుణ విషాదాల్లో ఒకటి'గా అభివర్ణించారు. 1954లో కృశ్చేవ్ పాలనలో బేబెల్‌ను నిరపరాధిగా ప్రకటించిన తర్వాతగానీ ఆయన రచనలు మళ్లీ వెలుగు చూడలేదు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో ఉక్రెయిన్ తన గతాన్ని పునఃసమీక్షించుకుంటూ, కొత్త చరిత్రను లిఖించుకుంటున్న వేళ, అక్కడి మేధావర్గంలో బేబెల్ మీద సంక్లిష్ట స్పందన ఉంది. కానీ '(ఉక్రెయిన్) అంధత్వం, అశక్తత, ఆ ఆశక్తత లోంచి పుట్టిన తెలియని కఠినత్వం' గురించి రాసిన బేబెల్ సృజన విస్మరించలేనిదని పొలిటికల్ సైంటిస్ట్ వాలెంటీన్ బుషాన్‌స్కీ అంటారు. ఒక దిశ లేకుండా పుస్తకాలు చదువుతున్న భార్య ఆంటోనినా పీరుష్కోవాకు అనవసర పుస్తకాల మీద సమయం వృథా చేసుకోకుండా ముఖ్యమైన క్లాసిక్స్ ఏవి చదవాలో ఒక జాబితా ఇస్తాడు బేబెల్. చదవడం ఎంత ముఖ్యమో, ఏవి చదవాలో తెలియడం అంతకన్నా ముఖ్యం. ఆ జాబితాలో మనం బేబెల్‌ను కలుపుకోవచ్చు.

# నేపాల్‌పై యువకేతనం



ఉవ్వెత్తున ఎగసిన నేపాల్ యువ తరంగంలో ఆర్నెల్లు దాటుతున్నా ఆగ్రహాగ్ని చల్లారలేదని, దాని సంకల్పం చెదరలేదని గత గురువారం నాటి పార్లమెంటు ఎన్నికలు నిరూపించాయి. నేరుగా ఎన్నికలు జరిగిన 165 స్థానాల్లో రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ(ఆర్‌ఎస్‌పీ) 125 సొంతం చేసుకుని ప్రజాస్వామ్యంతో ఇన్నాళ్లూ చదరంగమాడిన ప్రధాన పక్షాలన్నిటినీ తీవ్రంగా దెబ్బతీసింది. మరో 110 మందిని ఆ యా పార్టీలకొచ్చిన ఓట్ల శాతం ఆధారంగా నిర్ణయిస్తారు. ఏ పార్టీకీ తిరుగులేని మెజారిటీ ఉండరాదన్న ఆలోచనతో నేపాల్ దేశ రాజ్యాంగంలో ఈ ప్రాతినిధ్య నిష్పత్తి విధానాన్ని పొందుపరిచారు. తీరా ఆర్‌ఎస్‌పీ దాన్ని సైతం అధిగమించి మూడింట రెండొంతుల మెజారిటీ దిశగా దూసుకుపోతోంది. గెలుపు కోసం ప్రచార పటాటోపం, విచ్చలవిడి వ్యయం అవసరం లేదని, కేవలం హ్యాష్‌టాగ్‌లే ప్రత్యర్థులను మట్టికరిపిస్తాయని ఆర్‌ఎస్‌పీ నిరూపించింది. కీలకమైన అంశం ఏమంటే పట్టణాలు, పల్లెల వ్యత్యాసం లేకుండా అన్నిచోట్లా వామపక్షాలు, నేపాలీ కాంగ్రెస్ పార్టీ గల్లంతయ్యాయి. నేపాల్ మాదిరే శ్రీలంక, బంగ్లాదేశ్‌లలో కూడా యువత తిరగబడి పాలకులు పదవులు వదిలి పారిపోయేలా చేసింది. కానీ ఆ రెండుచోట్లా ఎన్నికల సమయానికల్లా సంప్రదాయ పక్షాలు ప్రత్యక్షమయ్యాయి. శ్రీలంకలో 1960లో ఏర్పడిన జనతా విముక్తి పెరుమున(జేవీపీ), బంగ్లాలో 1980లో ఆవిర్భవించిన బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ(బీఎన్‌పీ) విజేతలయ్యాయి. అక్కడ ఉద్యమంలో ముందుండి పనిచేసిన యువతకు అధికారంలో చోటు దక్కలేదు. కానీ నేపాల్ పరిస్థితి వేరు. సామాజిక మాధ్యమాల నిషేధంతో ఆగ్రహించి వీధుల్లోకొచ్చిన యువతకు ఆర్‌ఎస్‌పీకి చెందిన 35 ఏళ్ల బాలేంద్ర షా, ఇతర నేతలు మార్గదర్శనం చేశారు. వారితోపాటే నడిచారు. వారికి ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఇచ్చారు. పర్యవసానంగా ఈసారి ఎన్నికల్లో పార్టీల, నాయకుల కంచుకోటలు అనుకున్నవి తునాతునకలయ్యాయి. వీటన్నిటా గతానుభవం లేని యువత విజేతలయ్యారంటే సాధారణ ప్రజానీకం పాత తరంతో ఎంత విసుగెత్తిపోయారో అర్థం చేసుకోవచ్చు. అజేయుడనుకున్న మాజీ ప్రధాని కేపీ ఓలిశర్మ... బాలేంద్ర షా చేతిలో అవమానకరమైన రీతిలో ఓటమి పాలయ్యారు. ఒకప్పుడు విప్లవ వీరుడిగా నీరాజనాలందుకున్న మావోయిస్టు సెంటర్ నాయకుడు ప్రచండ అతి కష్టం మీద గట్టెక్కారు. ఆయన పార్టీకి ఒక డజను స్థానాలు మించి వచ్చే అవకాశం లేదు. అయితే ప్రధాని కాబోతున్న బాలేంద్ర షా ముందు ఎవరెస్టు శిఖరాన్ని తలపించేలా సమస్యలున్నాయి. నిరుద్యోగం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, ఆర్థిక వ్యత్యాసాలు ఆ దేశాన్ని పీడిస్తున్నాయి. ఉద్యోగాలు లేక జనాభాలో మూడోవంతు మంది చిన్నా చితకా ఉద్యోగాల కోసం భారత్ సహా పలు దేశాలకు వలస పోతున్నారు. వారు ప్రతి నెలా కుటుంబాలకు పంపే డబ్బే నేపాల్ ఆర్థిక వ్యవస్థకు ఆలంబన. నేపాల్ జీడీపీలో ఇది 28 శాతం. జలవిద్యుదుత్పాన మినహా ఖజానా కళకళలాడటానికి తోడ్పడే సహజ వనరులు లేవు. లోటు ఆర్థిక వ్యవస్థ, అరకొర వేతనాలు నేపాల్‌కు శాపాలు. మన దేశం తోడ్పాటునిస్తే ఉపాధి కల్పనకు బాటలు పరిచే ప్రాజెక్టులు వస్తాయని యువత ఆశిస్తోంది. అందుకే కావొచ్చు... ప్రతి ఎన్నికల్లోనూ రివాజుగా కనబడే భారత వ్యతిరేకత ఈసారి దాదాపు కనుమరుగైంది. సుస్థిర పాలన వుంటే ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తారు. అది లేకపోవటమే నేపాల్ ఎదుగుదలకు ఇన్నాళ్లూ ఆటంకంగా మారింది. పాలన అంటే నిరసనోద్యమాలు నడపటమంత సులభం కాదు. ఉద్యమకారుడి గెటప్ నుంచి సమర్థ పాలకుడిగా బాలేంద్ర పరివర్తన చెందాల్సి ఉంది. అసలే కోవిడ్ మహమ్మారితో విదేశాల్లో కొలువులు కొడిగడితే, వర్తమాన పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఆ సమస్యను మరింత పెంచాయి. లుంబినీ వనం, ఎవరెస్టు శిఖరం ఉన్నా పర్యాటక రంగం ఎదుగుదల లేదు. ఇవన్నీ మళ్లీ పట్టాలెక్కాలంటే పారదర్శక పాలన, నిపుణుల తోడ్పాటు, ఇరుగుపొరుగు ఆపన్న హస్తం అవసరం. మూణ్ణెల్లు గడిస్తే చాలు... జనం నిలదీయటం మొదలుపెడతారు. గత పాలకుల కన్నా భిన్నమైనవాడినని నిరూపించుకోవటం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన పాలన అందించటం బాలేంద్రకు తక్షణ సవాళ్లు.

# వక్రీకరణకు పరాకాష్ట



అసాధారణమైన రీతిలో 'వారు తుపాకీ కాల్చారు... ఆ తూటాతో న్యాయ వ్యవస్థ నెత్తురోడుతోంది...' అన్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ గురువారం నాడు చేసిన వ్యాఖ్యలు తీవ్ర స్థాయిలో కలకలం రేపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సిఇఆర్‌టి) ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశపూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. 'జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నాం.' అని సిజెఐ అనడం బాగానేవుంది కానీ ఎంతవరకు అది జరుగుతుందో చూడాలి. కన్నంలో దొంగలా దొరికిపోయిన కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణనివ్వడం తప్పించుకునే ప్రయత్నమే! ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం సరైనది. ఇంత తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన సుప్రీం 'న్యాయ వ్యవస్థను కూలంకషంగా పరిశీలించే హక్కును వినియోగించుకోవడం లేదా చట్టబద్ధమైన విమర్శలు చేసే హక్కును మేం ఈ సుమోటో ప్రొసీడింగ్స్ సందర్భంగా అణచివేయాలనుకోవడం లేదు.' అని చెప్పడం సముచితంగా వుంది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరిణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహితమైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికలైన సందర్భాలూ ఉన్నాయి. వాటిలో సాంఘిక శాస్త్రానికి చెందిన పాఠ్యాంశాల్లో ఎన్‌సిఇఆర్‌టి చేస్తున్నవే వివాదాలకు కారణంగా మారుతుండటం గమనార్హం. ఉదాహరణకు 7వ తరగతి పాఠ్య పుస్తకాల నుంచి గ్రీన్‌హౌస్ ప్రభావం, వాతావరణ మార్పులు, వాతావరణ వ్యవస్థలకు సంబంధించిన సూచనలు తొలగించడం, అలాగే, 8వ తరగతి పుస్తకాల నుంచి టిప్పు సుల్తాన్, నూర్జహాన్, రజియా సుల్తాన్, ఆంగ్లో -- మైసూర్ యుద్ధం వంటి చారిత్రాత్మక అంశాలకు సంబంధించిన పాఠాలు తొలగించడం వంటి అనేక దృష్టాంతాలున్నాయి. వాటన్నిటి సారాంశం భారత దేశ చరిత్రను వక్రీకరించడమే! అందునా మొగలాయీ పాలనను కించపరచడం లేదా మరుగుపరచడమే లక్ష్యంగా ఉంటున్నాయి. మరోవైపు సనాతన, ఛాందస భావాలను పెంపొందించడం, శాస్త్రీయ భావనలను చులకన చేయడమూ జరుగుతోంది. ఆయా సందర్భాల్లో గొప్ప చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. అయినా అధికార పీఠాన్నధిష్టించిన పరివార్ శక్తులు చట్ట సభల్లోనూ బయటా బుకాయింపులకు పాల్పడుతున్నారేతప్ప తమ తప్పు అంగీకరించింది లేదు. కొన్నిసార్లు వీధుల్లో వీరంగం కూడా వేస్తున్నారు. అయితే, ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహం తో సర్కారు వారు ఆత్మరక్షణలో పడ్డారు. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. పరివార్ శక్తులు సాగిస్తున్న వక్రీకరణల పర్వం గురించి దేశవ్యాప్తంగా తీవ్రమైన చర్చ జరగడం స్వాగతించదగినది. అయితే పరాకాష్టకు చేరిన ఈ వక్రీకరణను ప్రజలు అర్థం చేసుకోవడంతోపాటు ఇకపై ఇటువంటి ప్రయత్నాలు చేయకుండా అప్రమత్తమై అడ్డుకోవాలి. అందుకు చైతన్యవంతంగా నిలవాలి.

# అత్యంత విషపూరితమైన గడ్డిమందు పారాక్వాట్..! ప్లీజ్ క్విట్



అత్యంత విషపూరితమైన (హై అక్యూట్ టాక్సిసిటీ) గడ్డి/కలుపు మందు పారాక్వాట్‌ను నిషేధించాలన్న డిమాండ్ ఊపందుకుంది. దీన్ని 9 పంటల్లో గడ్డి/కలుపు నివారణకు వినియోగించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే, 25 పంటల్లో దీన్ని తెలిసో తెలియకో వాడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ మందును చల్లేటప్పుడు జాగ్రత్తలు తగిన రీతిలో తీసుకోకపోవటం వల్ల రైతులు, రైతుకూలీలు ఆ విషప్రభావానికి తీవ్రఅస్వస్థతకు గురై చనిపోతున్నారు. ఈ ప్రమాదకరమైన రసాయనం గాలి ద్వారా పీల్చినా, క్షణికావేశంలో తాగినా, దీన్ని చల్లిన నేలపై నడిచేటప్పుడు ముల్లు గుచ్చుకున్నా శరీరం విషపూరితమవుతుంది. ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, గుండె దెబ్బతింటాయి. దీని ప్రభావాన్ని అడ్డుకోవటానికి ఇప్పటి వరకు విరుగుడు చికిత్స అందుబాటులో లేదు. ఈ కారణంగా పారాక్వాట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నిషేధించాలన్న డిమాండ్ నానాటికీ బలపడుతోంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, డాక్టర్స్ ఎగెనెస్ట్ పారాక్వాట్ పాయిజన్ సంస్థలు సంయుక్తంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్‌లో పలువురు పాల్గొని నిషేధం కోసం పోరాడతామన్నారు. ఇప్పటికే ఒడిషా, కేరళ రాష్ట్రాల్లో నిషేధించారు. తెలుగు రాష్ట్రాల్లోనూ నిషేధించాల్సిన అవసరం ఉంది. పెస్టిసైడ్ యాక్షన్ నెట్‌వర్క్ ఇండియా కొన్ని సంవత్సరాల క్రితమే రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి నిషేధించాలని కోరింది. ఈ నేపథ్యంలో అసలు పారాక్వాట్ కలుపు/గడ్డి మందు పూర్వాపరాలేమిటో తరచి చూద్దాం... పారాక్వాట్ డైక్లోరైడ్.. నాన్--సెలెక్టివ్ కాంటాక్ట్ హెర్బిసైడ్. అంటే.. ఏదో ఒక రకం కలుపు మొక్కనో లేదా ఏవో కొన్ని రకాల కలుపు మొక్కల్నో నిర్మూలించడానికి ఉద్దేశించింది కాదు. ఇది తాకిన అన్ని ఆకుపచ్చ మొక్కల కణజాలాలను చంపుతుంది లేదా దెబ్బతీస్తుంది. వేగంగా పనిచేసే రసాయనం. ఇలాంటి కలుపు మందులు పారిశ్రామిక ప్రాంతాల్లో, రోడ్ల పక్కన చెట్లు, గడ్డిని నియంత్రచడానికి.. తేయాకు, పత్తి, బంగాళాదుంపలు తదితర పంటల్లో కలుపు మొక్కలను తొలగించడానికి పయోగిస్తారు. ఇటువంటి గడ్డి మందులు మొక్కల కణ త్వచాలను నాశనం చేయడం ద్వారా, కిరణజన్య సంయోగక్రియకు అంతరాయం కలిగించడం ద్వారా ఆ మొక్కలు ఎండిపోయేలా చేస్తాయి. దీనివల్ల గంటల్లోనే మొక్కల భాగాలు వేగంగా, స్పష్టంగా ఎండిపోతాయి, వాడిపోతాయి. పారాక్వాట్‌ను గడ్డి, పెద్ద ఆకులతో కూడిన కలుపు మొక్కలను వేగంగా నాశనం చేయడానికి విస్తృతంగా ఉపయోగిస్తారు.

## 1964 నుంచి వాణిజ్యపరంగా ఉత్పత్తి

పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందుకు 140 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. ప్రపంచంలో అత్యంత విస్తృతంగా ఉపయోగంలో ఉన్న, వివాదాస్పదమైన కలుపు మందులలో ఒకటి. 19వ శతాబ్దం చివరలో మొదటిసారిగా సంశ్లేషణ చేయబడినప్పటికీ, కలుపును చంపే దీని సామర్థ్యాన్ని 20వ శతాబ్దం మధ్యలో మాత్రమే గుర్తించారు. ఆస్ట్రియన్ రసాయన శాస్త్రవేత్తలు హ్యూగో వీడెల్, ఎం. రస్సోలు 1882లో మొదట అయోడైడ్ ఉప్పుగా సంశ్లేషణ చేశారు. 1955లో ఇంగ్లాండ్‌లోని ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఐఇఐ) శాస్త్రవేత్తలు వ్యవసాయ రసాయనంగా దాని సామర్థ్యాన్ని గుర్తించారు. 1962 నుంచి వాణిజ్య పరంగా ఉత్పత్తి చెయ్యటం ?ర?రంభమైంది. 1964 మొదట అమెరికాలో పురుగుమందుగా ఉపయోగించడానికి నమోదైంది. 1970 దశకం చివరలో మెక్సికన్ గంజాయి పొలాలపై పారాక్వాట్‌ను అమెరికా స్ప్రే చేయించింది. 1985లోజూన్‌లో వెండింగ్ మెషిన్ ద్వారా విక్రయించిన పానీయాలలో ఈ రసాయనం కలవటం ఫలితంగా కనీసం 10 మంది మరణించారు.

## 2007లో నిషేధించిన ఈయూ

అమెరికా 1978లో పారాక్వాట్‌ను అధిక విషపూరిత స్వభావం కారణంగా గుర్తించి, పరిమితంగా వాడే పురుగుమందుగా వర్గీకరించింది. 1980--90 దశకాల్లో అనేక దేశాలు దీన్ని నియంత్రించటం ప్రారంభించాయి. పారాక్వాట్ వల్ల ప్రజారోగ్యానికి తీరని హాని జరుగుతోందని స్వీడన్, తదితర ఐరోపా దేశాలు పట్టుబట్టటంతో 2007లో యూరోపియన్ యూనియన్ నిషేధించింది. ప్రస్తుతం చైనా (దేశీయ వినియోగం మాత్రమే), బ్రెజిల్, థాయిలాండ్‌తో సహా 70కి పైగా దేశాల్లో పారాక్వాట్ గడ్డి మందు వాడకాన్ని నిషేధించాయి లేదా దశలవారీగా వాడకాన్ని నిలిపివెయ్యటానికి నిర్ణయాలు తీసుకున్నాయి. అయినప్పటికీ అమెరికాతో పాటు భారత్ సహా అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఇప్పటికీ విస్తృతంగా ఉపయోగిస్తూనే ఉన్నారు.

## అమెరికాలో త్వరలో ఉత్పత్తి నిలిపివేత

పారాక్వాట్ గడ్డి మందు ప్రభావానికి గురైన వారికి పార్కిన్సన్స్ వ్యాధి వస్తోందని నమ్ముతున్నారు. దీని తయారీదారులపై ప్రస్తుతం అమెరికాలో వేలాది వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ నాటికి పారాక్వాట్ గడ్డి మందు తయారీని నిలిపివేస్తానని సింజెంట బహుళ జాతి కంపెనీ ప్రకటించినట్లు ద గార్డియన్‌లో తాజాగా కథనం ప్రచురితమైంది. ఈ నిర్ణయం ప్రజారోగ్యంలో ఒక మైలురాయి వంటిదని ఫ్లోరిడా యూనివర్సిటీలోని ఫిక్సెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ మైఖేల్ ఓకున్ వ్యాఖ్యానించారు. యూరప్ దేశాలు సహా అనేక దేశాలు నిషేధించినప్పటికీ అమెరికాలో సోయాబీన్స్, పత్తి, మొక్కజొన్న, ద్రాక్ష, పిస్తా, వేరుశనగ వంటి ఎన్నో పంటల్లో ఇప్పటికీ దీన్ని వాడుతూనే ఉన్నారు.

## భారత్‌లో పరిస్థితులు



భారతదేశంలో పారాక్వాట్ డైక్లోరైడ్ వాడకాన్ని నిషేధించాలన్న డిమాండ్ ప్రబలంగా ఉంది. దీన్ని ఉపయోగించడానికి జాతీయ స్థాయిలో అనుమతి ఉంది. అయినప్పటికీ.. దీని అత్యధిక విషపూరిత స్వభావం, దీన్ని తాగటం ద్వారా ఆత్మహత్య చేసుకునే వారి సంఖ్య పెరుగుతుండటంతో ఒడిషా, కేరళ వంటి రాష్ట్రాలు నిషేధించాయి. ఒడిశా రాష్ట్రంలో ?రాక్వాట్ అమ్మకం, పంపిణీ, వాడకంపై నిషేధం కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 2023 చివరిలో నిషేధించింది. ప్రతి ఆరు నెలలకోసారి నిషేధాన్ని పొడిగిస్తోంది. కేరళ గతంలో నిషేధాన్ని అమలు చేసింది. కానీ, పురుగుమందుల తయారీదారులు చట్టబద్ధంగా సవాలు చేసిన తర్వాత 2022లో దాన్ని రద్దు చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పారాక్వాట్ విష ప్రభావంతో వందలాది మంది మరణిస్తున్నందున దీన్ని నిషేధించాలని పిటిషనర్లు కోరుతున్నారు. కలుపు మందుపై మీ వైఖరేమిటో వివరించమని హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.

## 9 పంటలకే అనుమతి

పారాక్వాట్ కలుపు మందును టీ, కాఫీ, పత్తితో సహా తొమ్మిది నిర్దిష్ట పంటలపై మాత్రమే ఉపయోగించడానికి కేంద్ర క్రిమిసంహారకాల బోర్డు రిజిస్ట్రేషన్ కమిటీ అనుమతించింది. అయితే, దేశంలో 25 రకాల పంటలపై ఉపయోగించబడుతున్నట్లు పెస్టిసైడ్ యాక్షన్ నెట్‌వర్క్ ఇండియా సర్వే నివేదికలు సూచిస్తున్నాయి. ఇలా వాడటం భారతీయ క్రిమిసంహారకాల చట్టాన్ని ఉల్లంఘించటమే. భారత దేశంలో 1,500 కంటే ఎక్కువ తయారీ యూనిట్లు పారాక్వాట్‌ను ఉత్పత్తి చేయడానికి లైసెన్స్ పొందగా, వీటిలో 35 ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం నియమించిన అనుపమ్ వర్మ కమిటీ 2015లో పారాక్వాట్‌ను సమీక్షించి, 'కఠినమైన పరిమితులు', మెరుగైన ప్యాకేజింగ్ పద్ధతులు పాటిస్తూ వినియోగాన్ని కొనసాగించడానికి అనుమతించింది. అయితే ఈ చర్యలు సమర్థంగా అమలు కావటం లేదని నిపుణులు వాదిస్తున్నారు.

## సైనైడ్ కన్నా ప్రమాదకరం

వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పారాక్వాట్‌ను 'సైనైడ్ కంటే ప్రమాదకరమైనది' అని అభివర్ణిస్తున్నారు. ఎందుకంటే దీనికి విరుగుడు లేదు. అందువల్ల పొలాల్లో దీన్ని పిచికారీ చేసే క్రమంలో దాని విషప్రభావానికి గురైన వారు లేదా దీన్ని క్షణికావేశంలో తీసుకున్న వారికి చికిత్స చేసి రక్షించటం కష్టసాధ్యమైంది. దీంతో మరణాలు రేటు పెరుగుతోంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వంటి వైద్య సంఘాలు దీన్ని వెంటనే పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాయి.

## దేశవ్యాప్తంగా నిషేధించాలి

పారాక్వాట్ వంటి అత్యంత విషతుల్యమైన వ్యవసాయ రసాయనాల వాడాకాన్ని వదిలించుకోవడానికి, వాటి వల్ల కలిగే హానిని నిలువరించటానికి పనిచేస్తున్నాం. క్లోర్‌పైరిఫోస్, పురుగుమందులు, అలాగే అట్రాజిన్, పారాక్వాట్ డైక్లోరైడ్ కలుపు మందులపై అధ్యయనం చేశాం. పారాక్వాట్‌ను 9 పంటల్లో వాడటానికి ప్రభుత్వ అనుమతి ఉంటే 25 పంటల్లో వాడుతున్నట్లు మా అధ్యయనంలో తేలింది. దీన్ని వాడే క్రమంలో చాలా మంది దీని విషప్రభావానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారు. దీన్ని క్షణికావేశంలో తాగి ఆత్మహత్యల పాలవుతున్న రైతులు, రైతు కూలీల సంఖ్య కూడా చాలా ఎక్కువగా ఉంది. ప్రాథమికంగా ప్రాణాలను చంపడానికి రూపొందించబడిన పురుగుమందుల దీర్ఘకాలిక పరిణామాలను రైతులు, వినియోగదారులు అర్థం చేసుకోవాలి. పురుగుమందుల హానికరమైన ప్రభావాలపై శాస్త్రవేత్తలు మరింత పరిశోధన చేయాలి. విధాన నిర్ణేతలు కూడా తమ అవగాహనను పెంచుకోవాలి. రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి ఈ విష రసాయనాలను నియంత్రించడంపై దృష్టి పెట్టాలి. వాతావరణ మార్పుకు ప్రధాన కారకాల్లో విధ్వంసక పురుగుమందులు కూడా ఉన్నాయి. అత్యంత విషతుల్యమైన పారాక్వాట్ గడ్డి మందును దేశవ్యాప్తంగా నిషేధించాలి.

# ఫిట్స్‌కి సర్జరీ అవసరమా?


## పిల్లల పెంపకం

మా బాబుకి రెండో సంవత్సరంలో ఫిట్స్ మొదలయ్యాయి. అప్పటి నుంచి తరచుగా వస్తున్నాయి. నాలుగేళ్ల రకరకాల మందులు వాడాము. మొదట్లో మందులకు ఈ ఫిట్స్ కంట్రోల్ అయ్యాయి. కొంతకాలానికి మళ్లీ తీవ్రం అయ్యాయి. మళ్లీ డాక్టర్‌కి చూపించాం. మందులు స్టార్ట్ చేశాం. ఆరు నెలల పాటు ఫిట్స్ రావడం ఆగిపోయింది. నాలుగు నెలల నుంచి మళ్లీ వస్తున్నాయి. ఈఈజీ, ఎంఆర్ఐ చేయించాం. మందులు ఇచ్చారు. ఈ మందులు వాడిన తర్వాత అపెలెప్సీ సర్జరీ చేయాల్సిన అవసరం ఉంటుందని చెప్పారు. మరికొన్ని టెస్టులు కూడా చేయాల్సి ఉంటుందన్నారు. వాటిని బట్టి సర్జరీ ఎలా చేయాలనేది నిర్ణయమవుతుందని డాక్టర్ చెప్పారు. ఒక వయసు తర్వాత ఈ మూర్ఛ వ్యాధి పోతుందని కుటుంబ సభ్యులు చెప్పారు. దీని కోసం సర్జరీ అవసరమా? ప్రత్యామ్నాయం లేదా?



ఫిట్స్ (మూర్ఛ వ్యాధి) అరుదుగా వస్తుంది. జ్వరం ఎక్కువగా వచ్చినప్పుడు పిల్లలకు ఫిట్స్ వస్తాయి. ఇవి మూడు నుంచి అయిదు సంవత్సరాల వయసులో వాటంతటవే తగ్గిపోతాయి. కానీ, కొందరిలో పుట్టినప్పటి నుంచి తరచుగా ఫిట్స్ రావడం చూస్తుంటాం. వీటిని అపెలెప్సీ అంటారు. ఈఈజీ, ఎంఆర్ఐ పరీక్షలు సాధారణంగా చేస్తారు. జన్యు లోపాలు, ఇన్ఫెక్షన్లు, మెదడు నిర్మాణంలో లోపాలు, మెదడులో ట్యూమర్లు పెరగడం, మెదడులో రక్తస్రావం కావడం వల్ల ఫిట్స్ వస్తాయి. కొంతమంది పిల్లల్లో ఈ మూర్ఛ వ్యాధి మందులకు తగ్గిపోతుంది. డాక్టర్లు ఈఈజీ పరీక్ష చేసిన తర్వాత ఎప్పుడు మందులు ఆపాలో చెబుతారు. కానీ 20 నుంచి 30 శాతం మంది పిల్లల్లో మందులు వాడినా ఫిట్స్ కంట్రోల్ కావు. దీనిని 'డ్రగ్ రిఫ్రాక్టరీ ఎపెలెప్సీ' అంటారు. ఇలాంటి పిల్లలను లాంగ్ టర్మ్ మానిటరింగ్ చేయాల్సి రావొచ్చు. రెండు, మూడు రోజులపాటు నిరంతరం ఈఈజీ తీస్తాం. దీని ద్వారా ఫిట్స్ ఎప్పుడు, ఏ భాగంలో మొదలవుతున్నాయి? ఎలాంటి ఫిట్స్ వస్తున్నయో గుర్తిస్తాం. దాని తర్వాత ఎంఆర్ఐ, అవసరమైన ఇతర పరీక్షలు కూడా చేయిస్తాం. ఈ అన్ని పరీక్షల ఆధారంగా ఫిట్స్ మెదడులో ఏ భాగం నుంచి వస్తున్నాయో నిర్ధారణ అవుతుంది. అలాగే మెదడులో ఫిట్స్ మొదలయ్యే భాగంలో ఉన్న సమస్య కూడా అర్థమవుతుంది. ఆ తర్వాత.. మెదడు నిర్మాణంలో లోపాలు ఉంటే సరిచేస్తారు. మెదడులో సమస్యకు కారణమైన భాగాన్ని తొలగిస్తారు. అప్పుడు ఫిట్స్‌ని తగ్గించవచ్చు. ఎక్కడ సమస్య ఉందో తెలిసినప్పుడు మెదడుకు శస్త్ర చికిత్స చేస్తాం. కానీ కొందరిలో ఎక్కడ సమస్య ఉందో కచ్చితంగా తేలదు. అప్పుడు రకరకాల న్యూరో మాడ్యులేషన్ చికిత్సలు చేయాల్సిన అవసరం పడుతుంది. వగల్ నెర్వ్ మాడ్యులేషన్, డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ వంటి చికిత్సలతో ఫిట్స్‌ని నివారించడానికి, ఉపశమనం కలిగించడానికి అవకాశం ఉంది. మీ బాబుకు ఉన్న సమస్యకు కారణం ఆధారంగా చికిత్స చేస్తారు. లక్షణాల ఆధారంగా చికిత్స చేయరు. అధిక జ్వరం వచ్చినప్పుడు పిల్లల్లో ఫిట్స్ కామన్‌గానే వస్తాయి. అన్నీ ఒకే రకమైనవి కావు. వాటి కారణాలు కూడా వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి కొందరికి వెంటనే తగ్గదు. చికిత్స దీర్ఘకాలం చేయాల్సి రావొచ్చు. కొందరికి ఆపరేషన్ అవసరం పడొచ్చు. మీ బాబుకి డాక్టర్లు చెప్పిన పరీక్షలన్నీ చేయించండి. ఏది అవసరమో డాక్టర్లు చెబితే అదే చికిత్స చేయించండి. బంధువులు, ఇతరులు చెప్పినట్టు వాళ్లకు తెలిసిన పిల్లలకు జరిగిన చికిత్స మీ బాబుకి సరిపోకపోవచ్చు.

# రోజూ గుప్పెడు పిస్తా పప్పును స్నాక్స్‌గా తింటే ఎన్నో ఉపయోగాలు



చాలా మంది ఇష్టంగా తినే ఆరోగ్యకరమైన గింజల్లో పిస్తా పప్పు ఒకటి. వీటిలో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి ముఖ్యమైన పోషకాలు అనేకం ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, ఎక్కువ సమయం ఆకలి కాకుండా చేయడంలో పిస్తా పప్పు ఎంతో సహాయపడుతుంది. రాత్రి సమయంలో స్నాక్స్ గా తినడానికి పిస్తా పప్పు చాలా చక్కగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పిస్తా పప్పు తృప్తి కలిగించే ఆహారమని వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని అయితే వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది కనుక వీటిని మితంగా తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే పిస్తా పప్పును తీసుకోవడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## గుండె ఆరోగ్యానికి..

పిస్తా మొక్క ఆధారిత ప్రోటీన్ కు మంచి మూలం. సుమారు 28 గ్రాముల పిస్తా పప్పులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. శాకాహారులకు పిస్తా ప్రోటీన్ కు మంచి మూలమని చెప్పవచ్చు. అలాగే వీటిలో శరీరానికి అవసరమయ్యే తొమ్మిది రకాల ఆమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. వీటిలో మెగ్నీషియం కూడా మంచి పరిమాణంలో ఉంటుంది. గుండె స్పందనను నియంత్రించడంలో, కండరాలకు విశ్రాంతి ఇవ్వడంలో, నరాల పనితీరును మెరుగుపరచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. అలాగే నిద్రించే ముందు వీటిని తీసుకోవడం వల్ల వీటిలో ఉండే మెగ్నీషియం కారణంగా మంచి నిద్రను సొంతం చేసుకోవచ్చు. అదే విధంగా పిస్తాను తీసుకోవడం వల్ల కండరాల నొప్పులు కూడా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. పిస్తాలను స్కిన్నీ నట్స్ అని కూడా పిలుస్తారు. ఎందుకనగా ఇతర గింజలతో పోలిస్తే వీటిలో తక్కువ క్యాలరీలు ఉంటాయి. వాల్‌నట్స్, మకాడామియా వంటి నట్స్ తో పోలిస్తే అదే క్యాలరీలతో వీటిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవచ్చు.

## బరువు తగ్గేందుకు..

పిస్తాలో ఉండే ఫైబర్ వల్ల ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. దీంతో బరువు కూడా తగ్గవచ్చు. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో కూడా ఇవి సహాయపడతాయి. పిస్తాలో ల్యూటిన్, జియాక్సాంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వయసు పెరగడం వల్ల వచ్చే కంటి సమస్యల నుండి రక్షించడంలో దోహదపడతాయి. పిస్తాను తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరిగి రక్తహీనత తగ్గుతుంది. వీటిలో జింక్, విటమిన్ ఇ వంటి పోషకాలు ఉంటాయి. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇవి సహాయపడతాయి. చర్మ సంరక్షణలో కూడా పిస్తా దోహదపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి.

## ఎంత మోతాదులో తినాలంటే..

ఇలా అనేక రకాలుగా పిస్తా పప్పు ఆరోగ్యానికి మేలు చేస్తుందని, రాత్రి సమయంలో స్నాక్స్ గా తినడానికి ఇవి ఎంతో చక్కగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు. అయితే వీటిని రోజుకు 10 నుండి 12 పప్పుల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. వీటిని అతిగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఉప్పు లేని పిస్తా పప్పులను తీసుకోవడం మంచిది. ఉప్పు ఉన్న పిస్తా పప్పు రక్తపోటు ఉన్న వారికి అంత మంచిది కాదు. అలాగే వీటిలో ఆక్సలైట్స్ ఉంటాయి కనుక మూత్రపిండాల్లో రాళ్లు ఉన్న వారు వీటిని మితంగా తీసుకోవడం మంచిది. పిస్తా పప్పును రోజు వారి ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని అనేక పోషకాలు అందుతాయని వీటిని క్రమం తప్పకుండా తీసుకునే ప్రయత్నం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.



# కాస్త చల్లబడండి



శీతాకాలం ముగిసింది. ఎండాకాలం మొదలైంది. వాతావరణం మారినప్పుడు శరీర అంతర్గత వ్యవస్థలు బాహ్య వాతావరణానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నిస్తాయి. శీతాకాలం నుంచి వేసవికి మారినప్పుడు కొందరికి ఇమ్యూనిటీ పవర్ తగ్గడంతో రోగాల బారిన పడతారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం వస్తాయి. ఈ సమస్యల నుంచి శరీరాన్ని కాపాడుకునేందుకు మారుతున్న సీజన్‌కి తగ్గట్టు రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఆహారం, హైడ్రేషన్‌పై దృష్టి పెట్టాలి. వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ, డీహైడ్రేషన్ బారినపడతారు. వాతావరణ ఉష్ణోగ్రతలు వేగంగా పెరిగినప్పుడు శరీర రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అందుకే వేసవిలో ఫుడ్ పాయిజనింగ్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. కాబట్టి ఈ కాలంలో రోగనిరోధక శక్తి పెంచుకోవడానికి కొన్ని చిటాలు పాటిస్తే సరిపోతుంది. ఉసిరి, నిమ్మ, నారింజ వంటి సిట్రస్ జాతి పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. అలాగే జామపండ్లు ఎక్కువగా తినాలి. వైరస్ నుంచి బయటపడేందుకు జింక్ ఉన్న బాదం పప్పు, జీడిపప్పు, గుమ్మడి గింజలు, వాల్ నట్స్ తీసుకోవాలి. ఇక శరీర బలం కోసం పప్పులు, గుడ్లు, పనీర్ వంటి ప్రొటీన్లు అధికంగా ఉండేవాటిని ఆశ్రయించాలి. పెరుగు లేదా పులియబెట్టిన ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. వేసవికాలంలో చెమట ఎకువగా పడుతుంది. ఇది డీహైడ్రేషన్, తకువ రక్తపోటు, అలసట, తలనొప్పి, వడదెబ్బకు దారితీస్తుంది. ఈ సమస్యలు రాకుండా నీరు తాగడం చాలా ముఖ్యం. రోజులో కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి. కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, మామిడి పన్నా, మజ్జిగ వంటి సహజ పానీయాలు తాగితే మంచి ఫలితాలు ఉంటాయి. ఖాళీ కడుపుతో చల్లని నీరు తాగితే గొంతు నొప్పి రావొచ్చు. కాబట్టి, గోరువెచ్చని నీరు తాగడం మంచిది. మీతో పాటే ఒక వాటర్ బాటిల్ ఉంచుకోండి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620